నేటి దినపత్రిక
# సూర్య
## కర్నూలు | నంద్యాల
గురువారం | 12 అక్టోబర్ 2023 పేజీలు 8

### దేవరగట్టు బన్ని ఉత్సవాన్ని
# ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

- కర్నూలు జిల్లా కలెక్టర్ జి.సృజన



సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** ఈనెల 24న దేవరగట్టు బిన్న ఉత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించుకోవాలని దేవాలయ కమిటీ సభ్యులకు సూచిస్తూ ఉత్సవాల నిర్వహణకు తగిన వసతులను కల్పించాలని జిల్లా కలెక్టర్ జి.సృజన అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో దేవరగట్టు బన్ని ఉత్సవ ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్‌తో కలిసి అ ధికారులు, దేవస్థాన కమిటీ సభ్యులతో సమీక్షించారు. మొదట ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ ఉత్సవ ప్రాముఖ్యతను వివరించారు. బనిన ఉత్సవాలుగా ప్రసిద్ధి గాంచిన శ్రీశ్రీశ్రీ మాళా సమిత మల్లేశ్వరస్వామి దసరా ఉత్సవాలు ఈ నెల 19 నుంచి 28వ వరకు హోళగుంద మండలం దేవరగట్టులో జరుగనున్నాయని, 80వేల నుంచి లక్షన్నరమంది మిగతా 2లో




ఆలూరు పోలీస్‌స్టేషన్

# అమ్మో..
# ఆలూరు స్టేషన్‌నా..?

- రాను... రాను అంటున్న ఎస్ఐలు
- వెళ్లవయ్యా వెళ్లు అంటున్న జిలా అధికారులు
- ఎస్ఐ నాయక్ బదిలీ అయి నెలకు పైగా అయినా రాని కొత్త ఎస్ఐ
- దేవనకొండ స్టేషన్ కూడా ఆలూరు సర్కిల్ పరిధిలోకి
- వంద కిలోమీటర్ల పరిధిలో ఆలూరు పోలీస్ సర్కిల్



**ఆలూరు, మేజర్‌న్యూస్ :** ఆలూరు పోలీస్ స్టేషన్ అంటే ఒకప్పుడు ఎస్సైలు ఇక్కడ విధులు నిర్వహించడానికి పోటీపడేవారు. ఎందుకంటే మండలంలో ఎక్కడ సమస్యాత్మక గ్రామాలు లేకపోవడం ప్రశాంతంగా విధులు నిర్వహించుకొని హాయిగా బదిలీపై వెళ్లేవారు. జిల్లాలో ఎటువంటి ఫ్యాక్షన్‌లు, ఘర్షనలు లేకుండా మంచి వాతావరణంలో ఉండే మొదటి స్టేషన్‌లలో ఆలూరు ఒకటి. ఇక్కడ పనిచేసిన ఎస్సైలు, సిఐలుగా, డిఎస్పిలుగా రాష్ట్రంలో పనిచేస్తున్నారు. అయితే ప్రస్తుతం ఇక్కడ పనిచేయమని జిల్లా అధికారులు వెళ్లవయ్యా వెళ్లూ అంటుంటే ఎస్సైలు మాత్రం రాను రాను అంటూ వేరే ప్రాంతాలకు దూరంగా వెళ్తున్నారు. గత రెండేళ్లుగా ఇక్కడ విధులు నిర్వహించడానికి ఎస్సైలు ముందుకు రావడం లేదు.గత రెండేళ్లలో ఇక్కడ ముగ్గురు ఎస్సైలు మారారు. గతంలోఆలూరు స్టేషన్‌కు పోటీపడే వచ్చే అధికారులు ఇప్పుడు బలవంతం చేసినా విఆర్‌లో అయినా ఉంటాము కాని ఆలూరుకు వెళ్లమని తెగేసి చెబుతున్నారు.ఇక్కడ పేరుకే ఎస్సైలుగా విధులు నిర్వహించాలే తప్ప పెత్తనం అంతా రాజకీయ నాయకుల చేతుల్లో ఉంటుంది.ఎటువంటి సమస్యలైనా నాయకుల దగ్గర పరిష్కారం చేసుకోవాల్సిందే.కావున ఇక్కడ పనిచేయడానికి ఎస్సైలు ముందుకు రావడం లేదు.అందునా కొన్ని అసాంఘిక కార్యక్రమాలను కూడా మిగతా 2లో

- టీడీపీపై వైసీపీ పోస్టింగ్
- డీఎస్పీకి ఫిర్యాదు చేసిన టీడీపీ




# వార్...
# సోషల్ మీడియా వార్




నాడు నేడు అంటూ వైసీపీ ప్రచారం

**నంద్యాల, మేజర్‌న్యూస్‌బ్యూరో :** సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకీయ పార్టీలు వేడి పుట్టిస్తున్నాయి. ప్రధాన పార్టీలకు సోషల్ మీడియా ప్రసార సాధనంగా పని చేస్తుంది. నంద్యాల జిల్లా కేంద్రంలో అధికార వైసీపీ ప్రతిపక్ష టీడీపీ మధ్య సోషల్ మీడియా వార్ రగిలింది. టీడీపీ అధిష్టానం ఆదేశాలతో నంద్యాలలో 27 రోజులుగా చంద్రబాబు అక్రమ అరెస్ట్‌పై కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలకు విరామం ఇచ్చింది. ఇదే అంశాన్ని అధికార వైసీపీ సోషల్ మీడియా నంద్యాల టీడీపీ నేతలపై అధిష్టానం అక్షింతలంటూ అగ్గి రాజేసింది. అధికార వైసీపీ తెలుగుదేశం పార్టీపై దుష్ప్రచారం చేస్తుందంటూ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహబూబ్ వలి, 8వ వార్డు ఇన్‌చార్జి ఉప్పరి సురేష్‌లు డిఎస్పీ మహేశ్వరరెడ్డికి ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళ్లితే... మిగతా 2లో

### వ్యవసాయరంగానికి 9 గంటలు
# విద్యుత్ సరఫరా చేయాలి

- సరఫరా చేయని పక్షంలో ఆదోని డిఇ, కర్నూలు ఎస్ఇ కార్యాలయాలను ముట్టడిస్తాం
- తెలుగు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటపతిరాజు



రోడ్డుపై కూర్చొని ధర్నా చేస్తున్న గ్రామ రైతులు, నాయకులతో మాట్లాడుతున్న పోలీసులు

**కౌతాళం, మేజర్‌న్యూస్ :** వర్షాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, వ్యవసాయ రంగానికి సక్రమంగా విద్యుత్ సరఫరా చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేయడం తగదని తెలుగు రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, క్లస్టర్–3 ఇన్‌చార్జి అలూ్రి వెంకటపతిరాజు అన్నారు. ఈ మేరకు బుధవారం మండలంలోని ఎరిగేరి రగామంలో విచ్చలవిడిగా విద్యుత్ కోతలపై ఎరిగేరి రగామ రైతులు, టీడీపీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్పతో కలిసి భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ రైతుసంఘం జిల్లా రపధాన కార్యదర్శి, క్లస్టర్–3 ఇన్‌చార్జి అల్లూరి వెంకటపతిరాజు మిగతా 2లో

సూర్య

గురువారం | 12 అక్టోబర్ 2023

# వార్... సోషల్ మీడియా వార్

(మొదటిపేజీ తరువాయి)

టీడీపీ అధిష్టానం రిలే నిరాహార దీక్షలకు విరామం ఇచ్చిందని నంద్యాల టీడీపీ ఇన్‌చార్జి భూమా బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న దీక్షలకు విరామం ప్రకటించారు. అందులో భాగంగా నంద్యాల తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన దీక్షా శిబిరాన్ని బుధవారం ఉదయం తొలగిస్తూ వచ్చారు. అదే సమయంలో వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా సభ్యుడిగా భావిస్తున్న ఒకరు నంద్యాల టీడీపీ నేతకు అధిష్టానం అక్షింతలంటూ సోషల్ మీడియా వేదికగా పలు అంశాలను ప్రస్థావించారు. అందులో ప్రధానంగా సుమారు 30 రోజులుగా కొనసాగుతున్న దీక్షా శిబిరానికి వినియోగించిన సామాగ్రిని సప్లయ్ చేసిన వ్యక్తికి టీడీపీ నాయకుడు ఒక పైస ఇవ్వకుండా కక్కుర్తి వ్యవహారమంటూ ప్రస్థావిస్తూ రాష్ట్రంలో ఎక్కడా లేనని విధంగా నంద్యాలలో రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని టీడీపీ నాయకుడు ఎత్తి వేసినట్లు చెప్పుకొచ్చారు. వ్యాపారి టీడీపీలోని సీనియర్ నాయకుడు దృష్టికి తీసుకొని వెళ్ళగా సదరు టీడీపీ సీనియర్ నాయకుడు కక్కుర్తి వ్యవహారాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లిన వైనం అంటూ పొందు పరచారు. టీడీపీ నాయకుడు తనకు తానుగా నిర్ణయం తీసుకొని దీక్షా శిబిరాన్ని శాశ్వతంగా ఎత్తి వేశారంటూ చెబుతూ అధిష్టానం నుంచి మొట్టికాయలు పడ్డాయని, ఇదే అంశం నంద్యాలలో హాట్ టాపిక్‌గా మారిందని చెబుతూ పైస ఖర్చు లేకుండా పబ్లిసిటి కోసం ప్రాకులాడుతున్న టీడీపీ నేత అంటూ సోషల్ మీడియాలో వైరల్ అయింది. స్పందించిన షామియానా వ్యాపారి, 8వ వార్డు ఇన్‌చార్జి ఉప్పరి సురేష్ , మరియు మహబూబ్ వలిలు నంద్యాల డిఎస్పీ మహేశ్వరరెడ్డికి రాత



డిఎస్పీకి ఫిర్యాదు చేస్తున్న టీడీపీ నాయకులు

పూర్వకంగా ఫిర్యాదు చేశారు. టీడీపీ పార్టీ ఆదేశాల మేరకు దీక్షలకు విరామం ఇవ్వాలని చెప్పడంతో నంద్యాలలో విరామం ఇచ్చినట్లు అందులో పొందు పరచారు. సోషల్ మీడియాతోపాటు ఫేస్ బుక్‌లో టీడీపీ శిబిరానికి డబ్బులు ఇవ్వలేదని చేసిన పోస్టింగ్ అవాస్తవమని చెబుతూ తప్పుడు ప్రచారాలు, దుష్ప్రచారం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. టీడీపీ ఇన్‌చార్జి భూమా బ్రహ్మానందరెడ్డి 42 వార్డులలో ఇటువంటి శిబిరాలు ఏర్పాటు చేయడానికి సిద్ధమని ప్రకటించారు. తప్పుడు ప్రచారాలు చేసిన వారి వెనుక ఉండి ప్రోత్సహించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. సోషల్ మీడియాలో పోస్టింగ్ చేసిన సెల్ నెంబర్ పని చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. ఫేస్‌బుక్ అకౌంట్ ఫేక్ అని టీడీపీ ఆరోపిస్తుంది. ఇప్పటి వరకు వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా అధికారికంగా ఎటువంటి ప్రకటన చేయకపోవడం కొసమెరుపు.

### దేవరగట్టు బన్ని ఉత్సవాన్ని
## ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

ఈ ఉత్సవాల్లో పాల్గొనున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉత్సవాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లను చేయాలన్నారు. శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలుగకుండా చూసే బాధ్యత అందరిపై ఉందన్నారు. చట్టాన్ని అతిక్రమించకుండా, పండుగలో పాల్గొనాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దేవరగట్టు సమీప ప్రాంతాల్లో బన్ని ఉత్సవం రోజున మద్యం అమ్మకాలపై నిషేధం ఉంటుందన్నారు. వంద వరకు సీసీ టీవీ కెమెరాలు, హైమాస్ లైట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. డాక్టర్లు, వైద్యసిబ్బందిని నియమించాలని సూచించారు. పారిశుధ్యం, నీటివసతి, విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ నెల 18న దేవరగట్టులో ఏర్పాట్లపై మళ్లీ సమీక్ష నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో డీఆర్వో మధుసూధన్‌రావు, పత్తికొండ ఆర్డీవో మోహన్‌దాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### వ్యవసాయ రంగానికి 9 గంటలు
## విద్యుత్ సరఫరా చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ఈ ధర్నా కార్యకమాన్ని ఉద్దేశించి మాట్లారు. పంటలు పూత కాయ దశలో ఉన్నాయని, వర్షాలు లేకపోవడంతో కొంతమంది రైతులు బోరు, ఎల్లెల్సీ కాలువల ద్వారా పంటకు నీరు పెడదామనుకుంటే రోజుకి 9 గంంటలు కరెంట్‌లో కేవలం 4 గంటలు కోత విధిస్తూ ఈ వైసీపీ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. అసలే వర్షాలు లేక రైతులఉ సాగుచేఉసిన పంటలు ఎండిపోయే దశకు చేరుకునాన్యని, ఇలాంటి తరుణంలో విద్యుత్ కోతలు విధించడం భావ్యం కాదన్నారు. గురువారంలోపు 9 గంటల విద్యుత్‌ను అందించకోతే ఆదోని డీఈ, కర్నూలు ఎస్ఈ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. విద్యుత్, రెవెన్యూ, పోలీసు యంత్రాంగం వచ్చి రేపటి నుంచి కరెంట్ కోతలు లేకుండా అందిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా కార్యక్రమాన్ని వారు విరమించారు. ఈ కార్యక్రమంలో ఎరిగేరి గ్రామ టీడీపీ నాయకులు రామలింగ, బోయ బసవరాజు, స్వామి, రమేష్, నగేష్, రామాంజులు, డేవిడ్, పెద్ద ఎత్తున గ్రామ రైతులు పాల్గొన్నారు.

### ప్రజలందరూ ఆరోగ్య పరిరక్షణ పట్ల
## అప్రమత్తంగా ఉండాలి : కాటసాని రామిరెడ్డి



సమావేశంలో ప్రసంగిస్తున్న కాటసాని రామిరెడ్డి

**అవుకు, మేజర్‌న్యూస్ :** ప్రజలందరూ తమ ఆరోగ్య పరిరక్షణపట్ల అప్రమత్తంగా ఉండాలని బనగానపల్లె శాసన సభ్యుడు కాటసాని రామిరెడ్డి కోరారు. మండల కేంద్రమైన అవుకులోని రెండవ సచివాలయం వద్ద బుధవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరి ఆరోగ్య పరిరక్షణకై ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేద ప్రజలకు కార్పోరేట్ వైద్యం అందించడమే జగనన్న ధ్యేయమని ఈ సందర్భంగా అన్నారు. ఈ సభకు అధ్యక్షత వహించిన మండలాధ్యక్షుడు చల్లా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాల అమలు ద్వార పేద ప్రజల జీవన స్థితిగతులలో గణనీయమైన మార్పు తీసుకురావడానికి ఎంతో కృషి చేస్తోందని అన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అవుకు గ్రామ ఉప సర్పంచ్ చల్లా రఘునాథ రెడ్డి, తహశీల్దార్ వై. వెంకటేశ్వర్లు, ఎంపీడీవొ వెంకటేశ్వర రెడ్డి, గ్రామ కార్యదర్శి అశ్వనీకుమార్, నంద్యాల జిల్లా వైకాపా ప్రధాన కార్యదర్శి ముడియాల జయచంద్రా రెడ్డి, యువనాయకులు దుగ్గిరెడ్డి రవీంద్రనాథ రెడ్డి, వైద్యశాఖ సిబ్బంది, అంగన్‌వాడి, ఆశా వర్కర్లు పలువురు ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జగనన్న కంటి వెలుగు ద్వార లబ్దిదారులకు కంటి అద్దాలను రామిరెడ్డి అందజేశారు.

### అమ్మో..
## ఆలూరు స్టేషన్‌నా..?

(మొదటిపేజీ తరువాయి)

చూసిచూడనట్లు వ్యవహరించాల్సిందే. అయితే ఎస్సైగా విధులు నిర్వహించే వారు పాలక పక్షానికి సపోర్టు చేయాలన్నా ప్రతిపక్షంలో జిల్లాలో పెద్ద కుటుంబం ఉండడంతో అంత సాహసం చేయలేకపోతున్నారు.ఇటు పాలక పక్షానికి అటు ప్రతిపక్ష నాయకుల మధ్య నలగడం ఎందుకని ఆలూరుకు దూరంగా వెళ్తున్నారు.

**ఆలూరు సర్కిల్ పరిధిలోకి దేవనకొండ...**

పత్తికొండ రూరల్ సర్కిల్ పరిధిలో ఉన్న దేవనకొండ పోలీస్‌స్టేషన్‌ను రాష్ట్ర అధికారులు ఆలూరు సర్కిల్‌కు మార్చారు. రాష్ట్రంలో అత్యంత విస్తీర్ణం ఉన్న సర్కిల్ స్టేషన్ గా ఆలూరు ఉండబోతుంది. మార్లమడికి నుండి మాచాపురం వరకు దాదాపు వంద కిలోమీటర్లు సర్కిల్ పోలీస్‌స్టేషన్ అవుతుంది.దీంతో లా అండ్ ఆర్డర్ గాడి తప్పుతుందని ప్రజలు చర్చిస్తున్నారు.

ఇప్పటికే ఐదు మండలాలుగా ఉన్న ఆలూరు సర్కిల్ ఆరు మండలాలతో అతిపెద్ద సర్కిల్ స్టేషన్‌గా మారుతుంది. స్టేషన్ పరిధిలో చివరి గ్రామాలకు వెళ్లాలంటే ఒకరోజు సమయం కేటాయించే పరిస్థితి నెలకొంటుందని అందువల్ల ఆలూరు సర్కిల్‌ను రెండు సర్కిల్‌లుగా విభజిస్తే పాలనకు సులభతరం అవుతుందని రిటైర్డ్ పోలీస్ అధికారులు అభిప్రాయ పడుతున్నారు.ఇప్పటికైనా జిల్లా అధికారులు పాలనకు అనువుగా ఆలూరు సర్కిల్‌ను రెండుగా విభజించి ఆలూరుకు ఎస్సైని త్వరగా నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి

### జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రజలందరూ
## సద్వినియోగం చేసుకోవాలి

**పత్తికొండ టౌన్, మేజర్‌న్యూస్ :** సీఎం జగన్మోహన్‌రెడ్డి పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్షను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి నారాయణ దాసు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని జూటూరు మేజర్ గ్రామ పంచాయతీలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం కన్వీనర్ జయశ్చంద్ర అధ్యక్షతన వహించారు. ఎంపిపి మాట్లాడుతూ, పేద ప్రజల కోసం ఆరోగ్య భరోసా కోసం ప్రజలందరూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కవిత, మండల కన్వీనర్ కారం నాగరాజు, మాజీ సర్పంచు సోమశేఖర్, జిల్లా అధికార ప్రతినిధి శ్రీరంగడు, మైనార్టీ వక్ఫ్‌బోర్డు మెంబర్ టిఎండి హుసేన్, మండిగిరి సర్పంచు ప్రభాకర్‌రెడ్డి, బాస్కర్‌రెడ్డి, విజయమోహన్‌రెడ్డి, గైనలాజిస్టు డాక్టర్ శ్రావణి, డాక్టర్ శ్రీకాంత్, సెక్రటరీ సెహనబాల్ బోకారి, రామ కృష్ణ, ఎంఎంఎల్‌ఓహెచ్‌ఓలు, ఎఎన్‌ఎం, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

### రైతు భరోసా – 2 కేంద్రాన్ని తనిఖీ చేసిన
## జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావు

**అవుకు, మేజర్‌న్యూస్ :** అవుకు మండలంలోని అవుకు – 2 రైతు భరోసా కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావు మరియు సహాయ వ్యవసాయ సంచాలకులు సుధాకర్ రైతు భరోసా కేంద్రం నందు అందుబాటులో గల యూరియా ఎరువును మరియు ఇతర ఎరువులను పరిశీలించారు. రైతులకు యూరియా ఎరువులు కొరత రాకుండా చూడాలని గ్రామ వ్యవసాయ సహాయకులను ఆదేశించారు. అలాగే ఈ క్రాప్ ఈకేవైసికి చివరి తేదీ 12.10.2023వ తేదీ అని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కావున మండలంలోని రైతులు అందరూ తప్పనిసరిగా ఈకె.వై.సి చేయించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ హక్ మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

### ఆంజనేయస్వామి ఆలయంలో
## హుండీ చోరీ

**అవుకు, మేజర్‌న్యూస్ :**అవుకు గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి గుడి యొక్క తాళంను పగులగొట్టి హుండీలో ఉన్న రూ.6100 నగదును దొంగలించుకొని వెళ్లిన షేక్ వలిని ఎస్.ఐ విష్ణు నారాయణ అరెస్టు చేసి అతని వద్ద నుండి రూ.6100 రూపాయలు రకవరీ చేసి షేక్ వలిని రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపడమైనది.

### అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరించకపోతే
## సమ్మెలు ఉధృతం చేస్తాం
### ఏపి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.లలితమ్మ

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని అంగన్‌వాడి వర్కర్లకు, మినీ అంగన్‌వాడి వర్కర్లకు, హెల్పర్లకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి 2019 ఎన్నికలకు ముందు చేపట్టిన పాదయాత్రలో ఇచ్చిన హామీలను, వారు ఎదుర్కుంటున్న సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా అనుంబంధ సంఘాలను ఐక్యం చేసి ఏపి అంగన్‌వాడి వర్కర్లు, హెల్పర్ల అసోసియేషన్ ఆద్వర్యంలో పెద్దఎత్తున సమ్మెలు చేస్తామని ఏపి అంగన్‌వాడి వర్కర్స్, హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.లలితమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని స్థానిక కార్యాలయం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో అంగన్‌వాడి వర్కర్లకు, మినీ



సమావేశంలో సమస్యలపై చర్చించుకుంటున్న అసోసియేషన్ నాయకురాలు

అంగన్‌వాడి వర్కర్లకు, హెల్పర్లకు పక్క రాష్ట్రంలో కంటే వెయ్యి రూపాయలు ఎక్కువగా ఇస్తామన్న మాటను సిఎం జగన్ నిలబెట్టుకోవావలన్నారు. అదేవిధంగా టిఏ, డిఏలు ఇవ్వాలని, ప్రతినెల గౌరవ వేతనం సక్రమంగా జమ చేయాలని, తదితర బిల్లులను ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలను నవంబర్ మొదటివారంలోపు పరిష్కరించకుంటే అనుబంధ సంఘాలతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెలు ప్రారంభిస్తామన్నారు.

# సుప్రీంకోర్టు ఆదేశాలు అమలు చేయాలి



అంబేద్కర్ విగ్రహం ముందు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలుపుతున్న సఫాయి కర్మచారులు

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** సఫాయి కర్మచారుల పట్ల సుప్రీంకోర్టు ఆదేశాలను ఆయా జిల్లాల కలెక్టర్లు వెంటనే అమలు చేయాలని జిల్లా సఫాయి కర్మచారి ఆందోళన కన్వీనర్ నారాయణస్వామి, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కరుణాకర్, సీఐటీయూ నాయకులు బతకన్న, డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర కళ్లకు గంతలు కట్టుకొని నిసరిస తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సఫాయి కర్మచారి పునరావాస చట్టం 2013 ప్రకారం జిల్లా కలెక్టర్లు అమలు చేయ వాల్సి ఉందన్నారు. సఫాయి కర్మచారులు మనవ వ్యర్థలను తొలగించడం కారణంగా అనారోగ్యలకు గురై మృతి చెందుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభ సత్వాల నిర్లక్ష్యనికి వ్యతిరేఖంగా ప్రచారోద్యమం చేస్తున్నట్లు వారు తెలిపారు. అందులో భాగంగా మమ్మల్ని చంపడం ఆపండి అనే నినాదంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు. తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవదాసు, నరసింహులు, రాజు, మునెప్ప సంఘం నాయకులు పాల్గొన్నారు.

# బాలికల సంరక్షణ అందరి బాధ్యత.. పిడి నిర్మల

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** బాలికల సంరక్షణ కోసం విద్యార్థుల తల్లి దండ్రులతోపాటు, ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు బాధ్యత తీసుకోవాలని ఐసిడిఎస్ జిల్లా ప్రాజెక్టు అధికారిని నిర్మల అన్నారు. మండల కేంద్రమైన చాగలమరిలోని కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అంతర్జాతీయ సంస్థ అక్టోబర్ 11వ తేదీన ప్రపంచ బాలికల దినోత్సవం గా గుర్తించిందన్నారు. కావున ప్రతి ఒక్కరూ బాలికల సంరక్షణ కోసం, అన్ని రంగాల లో బాలికలు గుర్తించి అభివృద్ధి చేయాలన్నారు. తల్లిదండ్రుల సహకారంతోపాటు, పాఠశాలలో కళాశాలలో ఉపాధ్యాయులు అధ్యాపకులు వారి అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. ఉమెన్ వెల్ఫేర్ పరిరక్షణ కోసం మాక్ అసెంబ్లీ, మాకు పార్లమెంటు ద్వారా చట్టాలను అవగాహన కల్పించాలన్నారు. బాల్య వివాహాలు ప్రోత్సహించరాదని వాటి వల్ల జరిగే నష్టాలను విద్యార్థి దశ నుంచే వారికి తెలియజేయాలన్నారు. జిల్లాలో 1663 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయని వీటి ద్వారా నిత్యము పౌష్టికాహారము, గర్భవతులకు బాలింతలకు చిన్నారులకు అందిస్తున్నామన్నారు. 24294 మంది గర్భవతులు, 21, 472 మంది బాలింతలు అంగన్వాడి సెంటర్ల ద్వారా తొమ్మిది రకాల పౌష్టికాహారం అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని 99 అంగన్వాడి సెంటర్లకు నాడు నేడు కింద 50 లక్షలు నిధులు మంజూరయ్యాయి అన్నారు. మరిన్ని నిధుల కోసం ప్రతిపాదనను పంపించడం జరిగిందని ఆమె తెలిపారు. బాలికలకు విద్యార్థి దశ నుండే వారి సంరక్షణ ఏ రంగంలో అభివృద్ధి చెందుతారో ఆ రంగానికి వారు ఉపయోగించుకుండేలా మనం ప్రోత్సహించాలని, తల్లి దండ్రులు ప్రోత్సాహం అందించాలని కోరారు. ఈ సమావేశంలో కస్తూర్బా గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ సునీత అంగన్వాడి రెండవ సూపర్వైజర్ రషీద్ బేగం, అంగన్వాడి కార్యకర్తలు, జి ఎం ఎస్ కే లు, విద్యార్థులు కస్తూరిబా గాంధీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


పాఠశాలలో విద్యార్థినిలను ఉద్దేశించి మాట్లాడుతున్న ఐసిడిఎస్ ప్రాజెక్టు జిల్లా అధికారిని

# ప్రజలందరూ ఆరోగ్య శుద్ధి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి


కేంద్రాలను తనిఖీ చేస్తున్న జిల్లా నోడల్ అధికారి

**ఆస్పరి,మేజర్న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలందరూ తమ ఆరోగ్యాలను బాగుండాలని రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాలను శ్రీకారం చుట్టిందని జిల్లా నోడల్ అధికారి బాల మురళీకృష్ణ పేర్కొన్నారు. బుధవారం ఆస్పరి మండల పరిధిలోని నగరూరు గ్రామంలో సర్పంచు దుర్గప్పగారి సావిత్రమ్మ అధ్యక్షతన ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కేంద్రాలను జనరల్ డాక్టర్ రఘురామిరెడ్డి, బాలకృష్ణారెడ్డి, స్త్రీ వ్యాధి నిపుణులు డాక్టర్ కల్పన, మాధవిలత, చిన్నపిల్లల డాక్టర్ కృష్ణలు రోగులకు వైద్య చికిత్సలు చేశారు. గ్రామంలోని ప్రజలందరికి బీపీ, షుగర్ పరీక్షలతోపాటు హెల్త్ పరీక్షలు, తదితరపరీక్షలు నిర్వహించారు. అనంతరం మందులను పంపిణీ చేశారు. ఈ కేంద్రాలను నోడల్ అధికారి తనిఖీ చేశారు. కేంద్రాల్లో ఎంతమందికి వైద్య చికిత్సలు చేశారనే విషయంపై ఆరా తీశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, జిల్లా 456 సచివాలయాలు ఉన్నాయని, ఇప్పటిదాక రూరల్, అర్బన్ కేంద్రాల్లో మాత్రమే జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాలు జరుగుతున్నాయని, గురువారం నుండి సీఎం అదేశాల మేరకు వార్డు సచివాలయాల్లో కూడ జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యాల కోసం వైద్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ప్రజలందరూ ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ రాముడు, మాజీ ఎంపిటీసీ మురళీమోహన్, పంచాయతీ సెక్రటరీ వెంకటేష్, ఆర్.ఐ గోవిందరాజులు, విద్యాకమిటీ ఛైర్మన్ రవి, ఎఎన్ఎం సుజాత, పిహెచ్ఓ మారుతి ప్రసాద్, ఎఎన్ఎంలు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# హామీలను నెరవేరుస్తున్న ఏకైక సీఎం జగనన్న

**నంద్యాల రూరల్, మేజర్న్యూస్ :**


ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా రవి

నంద్యాల మున్సిపల్ పరిధిలోని 27వ వార్డు దేవనగర్-2లో 153వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం వార్డు కో ఆప్షన్ సభ్యులు శోభారాణి వార్డు ఇన్చార్జి బాషా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవి పాల్గొని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో దృఢ సంకల్పంతో రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రజాదరణ పొందుతున్నదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ఏయే స్థాయిలో ఎవరికి చెందుతున్నాయో ఎమ్మెల్యే ఆరాతీసి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి సంక్షేమ పథకాలైన నవరత్నాలు తదితర అంశాలు ప్రజాదరణ పొందుతూ ప్రజల్లో జగన్మోహన్రెడ్డిపై నమ్మకం కుదిరించుకుంటూ అభివృద్ధి దృష్టిలో పయనిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల అభివృద్ధి కోసం నాడునేడు కార్యక్రమం అనేక రకాలైన హామీలను నెరవేరుస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధిని గాలికి వదిలేసిందని వైయస్సార్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నంద్యాల అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో చైర్పర్సన్ మాబున్నీసా, వైస్ చైర్మన్ పాంషావలి, పట్టణ అధ్యక్షులు పడకండ్ల సుబ్రమణ్యం, పున్నా శేషయ్య, జాకీర్ హుశేన్, రమణ, తదితరులు పాల్గొన్నారు.

# వైద్యసేవలను సద్వినియోగం చేసుకోండి

**ఎంపిడిఓ ఫజుల్రహిమాన్**

**ప్యాపిలి, మేజర్న్యూస్ః**

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఎంపిడిఓ ఫజుల్రహిమాన్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని పెద్దపూదిళ్ళ గ్రామంలో జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 502 ఓపిలు, 24 మంది అనారోగ్య సమస్యలున్న వారిని రెఫర్ చేసినట్లు వైద్యాధికారిణీ డాక్టర్ వాణిశ్రీ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైకాపా నాయకులు, వైద్యులు జయలక్ష్మి, ప్రసాద్నాయక్, ఇంతియాజ్ఖాన్, వైద్య, పంచాయితీ, సచివాలయ సిబ్బంది, ఆశా, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.




# ప్రమాదవశాత్తు కింద పడి వ్యక్తి మృతి

**ఓర్వకల్లు, మేజర్న్యూస్ :**

ప్రమాదశాత్తు కింద పడి ఓ వ్యక్తి మృతిచెందారు. మండల పరిధిలోని గుమ్మితం తాండకు వెళ్లే రహదారిలో కరెంట్ టవర్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అయితే బుధవారం ఈ పనుల్లో పనిచేస్తున్న ఝార్ఖండ్ రాష్ట్రం వెస్ట్ శింగ్బం జిల్లాకు చెందిన కాంగ్రెస్హేమ్బ్రమ్మ(31) ప్రమాదవశాత్తు కింద పడి మృతిచెందాడు. మృతుడి అన్న కిషప్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఓర్వకల్లు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రమాదవశాత్తు నిప్పంటుకొని దుకాణాలు దగ్ధం

**- రూ .2 లక్షల నష్టం**


దగ్ధమైన దుకాణాల దృశ్యం

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** చాగలమర్రి పట్టణంలోని రిక్వెస్ట్ స్టాఫ్ వద్ద పేదవారు ఏర్పాటు చేసుకున్న రెండు శీతల పానీయ దుకాణాలు బుధవారం తెల్లవారుఝామున ప్రమాదవశాత్తూ నిప్పంటుకొని దగ్ధమయ్యాయి. చాగలమర్రి పట్టణానికి చెందిన భాష, రమణయ్యలు ఏర్పాటు చేసుకున్న శీతల పానీయ దుకాణాలలో జరిగిన అగ్నిప్రమాదంలో కూలింగ్మిషన్,ఫ్రిడ్జ్లు, శీతల పానీయాలు కాలిపోయి బాధితులకు బారీ నష్టం వాటిల్లింది. స్థానికులు మంటలను ఆర్పివేయడంతో భారీ ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో సుమారు రూ 2 లక్షల మేర నష్టం వాటిల్లిందని బాధితులు వాపోయారు. విషయం తెలుసుకున్న జేసిఎస్ జిల్లా అధ్యక్షుడు బాబులాల్ సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులను పరామర్శించారు. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

# విజిలెన్స్ అధికారుల దాడులు.. అక్రమ బియ్యం పట్టివేత

**హొళగుంద,మేజర్న్యూస్ :** హొళగుందలో బుధవారం విజిలెన్స్ అధికారులు దాడులు చేశారు. ఆదోనికి చెందిన ఒక వ్యక్తి సివిల్ సప్లయ్ బియ్యాన్ని పోగా చేసి ఆక్రమంగా కర్ణాటకకు తరలించడానికి హొళగుందలో గోదాములో నిల్వ ఉంచిన బియ్యాన్ని విజిలెన్స్ సిఐ రామకృష్ణ,ఎస్ఐ హనుమంతు,విజిలెన్స్ తహాశీల్దార్ వెంకటనారాయణ సమాచారం అందుకుని దాడి చేసి 126 బ్యాగ్లో ఉన్న 73.15 క్వింటాల్ ఆక్రమ బియ్యంను స్వాధీనం చేసుకున్నారు. దాడులో విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్డీఎస్ కుడి కాలువ పనులు వెంటనే చేపట్టాలి


సచివాలయంలో వినతి పత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ఆర్డీఎస్ కుడికాలువ పనులను యుద్ధ ప్రతిపాధికంగా చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన్నగౌడ్, గోనెగండ్ల మండల సీపీఐ. కార్యదర్శి నాగప్ప డిమాండ్ చేశారు. బుధవారం అలువాల గ్రామంలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు సచివాలయం ఎదుట అరగంట పాటు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పంపన్న గౌడ్, నాగప్పలు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం ప్రాజెక్టు పట్ల నిర్లక్ష్యధోరణి వ్యవహరిస్తుందని అన్నారు. కొన్నెళ్లుగా ఆర్డీఎస్ కుడికాలువ పనులు నిలిచిపోయాయని వాటిని ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలన్నారు. సమస్యలతో కూడిని వినతి పత్రంను కార్యదర్శి కి అందజేశారు. సీపీఐ నాయకులు. రాముడు, రామలింగప్ప, నరసింహులు, హనుమంతు, ఈరన్న, గోపాల్ పాల్గొన్నారు.

# బాబుకి తోడుగా మేము సైతం



**దొర్నిపాడు ,మేజర్ న్యూస్ :** బాబుకి తోడుగా మేము సైతంకార్యక్రమంలోభాగంగా దొర్నిపాడు మండలం బుర్రారెడ్డి పల్లె గ్రామంలో బుధవారం రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి మాజీ మంత్రి భూమా అఖిలప్రియ హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె వైసిపి ప్రభుత్వంచేస్తున్న అరాచకాలను దౌర్జన్యలను, అక్రమాలను ప్రజలకు వివరిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ వచ్చే ఎలక్షన్లో వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పి నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి చేసుకోని మన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అమరసాని రవికుమార్,లింగుట్ల నాయుడు, మండల టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలెక్టర్ను కలిసిన ఏపీఆర్ఎస్ఏ నాయకులు

**కర్నూలు, మేజర్న్యూస్ప్రతినిధి:**

ఏపీఆర్ఎస్ఏ రాష్ట్ర కార్యవర్గంకు ఇటీవల జరిగిన ఎన్నికల్లో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నికైన ఎం.వెంకటరాజు బుధవారం జిల్లా కలెక్టర్ జి.సృజనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఏపీఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గిరికుమార్రెడ్డి, నాగరాజులు ఆయన వెంట ఉన్నారు. జిల్లా కలెక్టర్ రాష్ట్ర కార్యవర్గానికి ఎన్నికైన ఎం.వెంకటరాజును అభినందించారు.

# తెదేపా హయాంలోనే బీసీలకు న్యాయం

**తెదేపా హాయాంలో నే బీసీలకు ఎన్నో సంక్షేమ పథకాలు**



భూమా అఖిలప్రియ తో పాటు దీక్షలో పాల్గొన్న టిడిపి బీసీ సెల్ నాయకులు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ హాయంలోనే బీసీలకు బీసీలకు న్యాయం జరిగిందని ఎన్నో సంక్షేమ పథకాలను బీసీల కోసం ప్రవేశపెట్టడం జరిగిందని మాజీ మంత్రిభూమా అఖిలప్రియ అన్నారు.తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ 30 రోజులుగా రిలే నిరాహార దీక్షలు ఆళ్లగడ్డలో జరుగుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారం తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ నాయకులు దీక్షలో పాల్గొనడంజరిగింది.వీరికి సంఘీభావంగా భూమా అఖిలప్రియ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంబిసి, ఎస్సీ ఎస్టీ మైనారిటీ కాపు చేనేత మత్స్యకార కార్పొరేషన్‌లో ఏర్పాటు చేయడం జరిగింది కానీ నిధులు మంజూరు చేయక వాటిని నిర్వీర్యం చేసిందన్నారు. బీసీల సంక్షేమం కోసం పాటుపడింది తెలుగుదేశం పార్టీనే అన్నారు. వైకాపా నాయకులకు ప్రోటోకాల్ కోసమే ప్రభుత్వం ఈ కార్పొరేషన్లను ఏర్పాటు చేయడం జరిగిందని విమర్శించారు. నంద్యాల పార్లమెంట్ బీసీ సెల్ స్పోక్ పర్సన్ సల్ల నాగరాజు యాదవ్ మాట్లాడుతూ అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేయడమే కాకుండా, కులవృత్తుల వారికి, చేతి వృత్తుల ద్వారా ప్రయోజనం పొందే దానికి కావలసిన పనిముట్లను అందజేయడం జరిగిందన్నారు. బీసీలను ఆర్థికంగా మెరుగుపరిచేందుకు అనేక రకాల పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఏ తప్పు చేయని మా నాయకుడు చంద్రబాబు ను వైకాపా ప్రభుత్వం కుట్రపన్ని అక్రమ అరెస్టు చేయించడం జరిగిందన్నారు. బీసీ సెల్ ద్వారా ఆయన అక్రమ అరెస్టును ఖండిస్తున్నామన్నారు.మాజీ ఎంపిటిసి బాలచంద్రుడు, ఆళ్లగడ్డ బీసీ సెల్ నాయకులు నాగేశ్వరరావు, లింగమయ్య, దూదేకుల మస్తాన్, గుర్రప్ప ,పుల్లయ్య, శ్రీనివాసులు, లింగమయ్య, గౌడ్, రమేష్, ఓబులేసు, యువరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతోనే అక్రమ అరెస్టులు

**డోన్ నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ ధర్మారం మన్నె సుబ్బారెడ్డి**



డోన్ నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ ధర్మారం మన్నె సుబ్బారెడ్డి

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌ః** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని అందుకే అధికారాన్ని అడ్డుపెట్టుకొని ప్రతిపక్ష నాయకులపై తప్పుడు కేసులు బనాయించి లబ్ది పొందాలని చూస్తున్నారని డోన్ నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ ధర్మారం మన్నె సుబ్బారెడ్డి అన్నారు. చంద్రబాబునాయుడి అరెస్ట్‌కు నిరసనగా చేపట్టిన నిరసన దీక్షలు బుధవారం నాటికి 29వ రోజుకు చేరుకున్నాయి. నిరసన దీక్షకు బేతంచెర్ల మండలంలోని సిమెంట్‌నగర్, గోరుమానుకొండ గ్రామాల టిడిపి నాయకులు దీక్షలో కూర్చున్నారు. అనంతరం దీక్షలో కూర్చున్న వారికి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి, నియోజకవర్గ పరిశీలకుడు కమతం కాటమయ్య, రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణలు ఉదయం సంఘీబావం తెలిపి అనంతరం సాయంత్రం 5ః00 గంటలకు వారు దీక్షలో కూర్చున్న వారికి నిమ్మరసం అందించి దీక్షను విరమింపచేశారు. దీక్షలో కూర్చున్న వారిలో సిమెంట్‌నగర్, గోరుమానుకొండ గ్రామాల టిడిపి నాయకులు రాముడు, ఉరుకుందు, వాసు, సురేష్, వెంకటేష్, మాబుసుబాన్, ఇస్మాయిల్, సూరి, ఆంజనేయ, ఆనందు, శేఖరయ్య, బుజ్జి, వెంకటరాముడు, మధు, గోవిందు, మహేష్, నరసింహ, సుబ్బయ్య, మస్తాన్‌వలి, ప్రసాద్, గోరుమానుకొండ గ్రామ టిడిపి నాయకులు వీరాంజినేయులు, రాజశేఖర్, చంద్రశేఖర్, తిరుమలేష్, రవికుమార్, బాబు, వినోద్, గుర్రమ్ గోపి, విష్ణువర్ధన్‌లు కూర్చున్నారు. దీక్షకు సంఘాబావం తెలిపిన వారిలో డోన్ మండల టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులుయాదవ్, నాయకులు రవీంద్రనాయక్, అబ్బిరెడ్డిపల్లె గోవిందు, న్యాయవాది భాస్కర్, కుమ్మరి సుధాకర్, మహమ్మద్‌రఫీ, గోవిందు, తాడురు రమణయ్య, నాగేశ్వరరావు, గోవిందరెడ్డి, బేతంచెర్ల లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల తిరుపతి ఆలయం ఆదాయాన్ని ఇతర ప్రభుత్వ అవసరాలకు వాడరాదు

**– వీహెచ్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు నందిరెడ్డి సాయిరెడ్డి**

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** తిరుమల తిరుపతి దేవాలయం ఆదాయాన్ని ఇతర ప్రభుత్వ అవసరాలకు వాడకూడదని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు నందిరెడ్డి సాయిరెడ్డి అన్నారు. బుధవారం నగరంలోని వరసిద్ధి వినాయక మందిరంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీ బడ్జెట్‌లో సంవత్సరంలో ఒక శాతం నిధులను తిరుపతి నగర అభివృద్ధికి కేటాయించాలన్న నిర్ణయాన్ని వీహెచ్‌పీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో ప్రజా ఉద్యమాన్ని పెద్ద ఎత్తున చేపడతామన్నారు. ఇప్పటికే టీటీడీ నిధులను భక్తుల సౌకర్యాల పేరుతో తిరుపతి అభివృద్ధికి కేటాయిస్తున్నారన్నారు. ఇప్పుడు పర్సంటేజ్ పేరుతో శాశ్వతంగా నిధులను కాజేసే ఈ దుర్మార్గపు పరిస్థితిని వ్యతిరేకిస్తున్నామన్నారు. వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు గోరంట్ల రమణ మాట్లాడుతూ తిరుమలతిరుపతి దేవస్థానం పాలక వర్గం ఇలా నిధులు ఇవ్వడం మొదలుపెడితే ఈ నిధులను బదలాయించే ప్రక్రియలో ఇక



మాట్లాడుతున్న నందిరెడ్డి సాయిరెడ్డి

పర్సంటేజ్‌కు పెంచుకుంటూ పోయే అవకాశం ఉందన్నారు. ఈ పరిస్థితి నేరుగా తిరుమల తిరుపతి దేవస్థానం హుండీలో నుంచి మున్సిపాలిటీకి నిధులను కబ్జా చేయడం కోసం టీటీడీ హుండీలో చేయి పెట్టినట్లే అవుతుందన్నారు. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో వీహెచ్‌పీ రాష్ట్ర ధర్మప్రసార్ కన్వీనర్ ఎ.వి.ప్రసాద్, రాష్ట్ర కోశాధికారి సందడి మహేష్, జిల్లా కార్యదర్శి మాళిగి భానుప్రకాష్, జిల్లా కోశాధికారి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## ఆరోగ్య సురక్ష క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి– జిల్లా కలెక్టర్ జి.సృజన

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** ఆరోగ్య సురక్ష క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.సృజన పేర్కొన్నారు. బుధవారం కర్నూలు మండలం ఉల్చాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును జిల్లా కలెక్టర్ జి.సృజన కోడుమూరు ఎమ్మెల్యే జె.సుధాకర్ కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గురించి ప్రజలకు చెప్పడం కోసమే ఇక్కడకు వచ్చానన్నారు. ప్రజలు సంపాదించిన సంపదనలో ఎక్కువ శాతం విద్య, వైద్యం కోసం ఖర్చు పెడతారని, ఇటువంటి సమస్యలను గుర్తించిన రాష్ట్రప్రభుత్వం ఎంతో నాణ్యతతో కూడిన విద్యను, వైద్యంను ప్రజల వద్దకు తీసుకొని వచ్చే గొప్ప ఆలోచన చేసిందని, అందులో భాగంగానే బహుశ ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజలకు ఏడు రకాల పరీక్షలు చేసి ఏమైనా బీపీ, షుగర్, దీర్ఘకాలిక రోగాలు వచ్చే సూచనలు ఏమైనా ఉన్నాయా అని తెలుసుకొని అదే గ్రామంలో15రోజుల తర్వాత జగనన్న సురక్ష క్యాంప ఏర్పాటు చేసి గ్రామంలో నివసిస్తున్న ప్రజకలు ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉన్నాయి అనే దాని మీద ప్రొఫైల్ ఐడీ తయారు చేసుకొని సంబంధిత వారికి మందులు అందించడమే కాకుండా క్యాం పు వద్ద నివారించలేని రోగాలకు ఏమైనా ఉంటే ఆరోగ్యశ్రీ సేవల ద్వారా ఆసుపత్రులకు రెఫర్ చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలన్నారు. కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని తీసుకవచ్చారన్నారు. కర్నూలు రూరల్ తహశీల్దార్ శివరా ముడు, జిల్లా వైద్యాధికారి రామగిడ్డయ్య, గ్రామ సర్పంచ్ సాగర్, మండల ఎంపీపీ, పాల్గొన్నారు.



వైద్యులతో మాట్లాడుతున్న కలెక్టర్ జి.సృజన

## పేద ప్రజల కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష ..ఎమ్మెల్యే ఆర్థర్



డాక్టర్లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆర్థర్

**పాములపాడు, మేజర్ న్యూస్ :** పేద ప్రజల కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రవేశపెట్టినట్లు,ఈ బృహత్తర కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని నందికొట్కూరు శాసనసభ్యులు తోగురు ఆర్థర్ పేర్కొన్నారు. మండల పరిధిలోని మిట్ట కందల గ్రామంలో జగనన్న సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ఆర్థర్ ప్రారంభించి వైద్య సేవలను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన నాలుగున్నరేళ్ల పాలనలో పేదల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారని చెప్పారు. అందులో భాగంగా ప్రతి గ్రామంలో క్లీనిక్స్ ఏర్పాటు చేసి అందులో సిబ్బంది కొరత లేకుండా పూర్తిస్థాయిలో నియమించి ప్రజలకు మెరుగైన వైద్యసేవలుఅందిస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలో కూడా ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత వైద్య సిబ్బంది ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా సిబ్బంది మీ ఇళ్లకే వచ్చి పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేస్తున్నారని, ఇది దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి కూడా చేయలేదన్నారు. అనంతరం వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బందితో వివరాలు అడిగి తెలుసుకుని రోగులకు జగనన్న సురక్ష కిట్లను పంపిణీ చేశారు. వైద్య శిబిరం ప్రాంగణంలోనే డ్వాక్రా మహిళలు తయారు చేసిన ఆర్గానిక్ వంటలను తిలకించారు. కార్యక్రమంలో ఎంపీడీవో గోపికృష్ణ, డిప్యూటీ ఎమ్మార్వో పటాన్ బాబు, ఏవో పనిశ్వర్ రెడ్డి ఎంఈఓ బాలాజీ నాయక్, రఘురాం రెడ్డి, భీమ శేఖర్,కోఆపేడ్ మెంబర్ముర్తుజాఅలీ,ముడియాలరమణారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## త్రోబాల్ పోటీలకు రాచర్ల విద్యార్థినీ ఎంపిక



ఎంపికైన విద్యార్థినీ యల్లేశ్వరి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః** మండల పరిధిలోని రాచర్ల గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న యల్లేశ్వరి అనే విద్యార్థినీ త్రోబాల్ పోటీల నందు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం ఉమాదేవి పేర్కొన్నారు. బుధవారం పాఠశాల నందు ఏర్పాటు చేసిన అభినందన సభ యందు రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థినీ యల్లేశ్వరిని, వ్యాయామ ఉపాధ్యాయులు అశోక్‌రెడ్డిని పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శేషయ్య, జీవలత, ఫరీదా, హరిత, జయతులసమ్మ, లక్ష్మినాయక్, వేణుగోపాల్‌రెడ్డి, మహేశ్వరి, షకీల, ప్రకాష్‌బాబు, జయలక్ష్మిలు పాల్గొన్నారు.

## పంట రుణాలు రెన్యూవల్ చేసుకొని వడ్డీ రాయితీ పొందండి

**ఏపిజిబి మేనేజర్ కె.విజయభాస్కర్‌రెడ్డి**



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న మేనేజర్ కె.విజయభాస్కర్‌రెడ్డి

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః** రైతులు వారి పంటలపై తీసుకున్న రుణాలను ఏడాదిలోపు రెన్యూవల్ చేసుకొని వడ్డీ రాయితీ పొందాలని వెల్దుర్తి ఆంధ్రప్రగతి గ్రామీణబ్యాంక్ మేనేజర్ కె.విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆంధ్రప్రగతిగ్రామీణబ్యాంక్ వెల్దుర్తి శాఖ వారి ఆధ్వర్యంలో వెల్దుర్తి పట్టణం నందు నాబార్డ్ వారి సహకారంతో ప్రజలకు, బ్యాంక్ ఖాతాదారులకు ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ కె.విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలు, ఖాతాదారులందరూ ప్రధాన మంత్రి జన్‌ధన్ భీమాయోజన, సురక్షభీమా యోజన, అటల్ పెన్షన్‌యోజన పథకాలను వారివారి అర్హతను బట్టి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు నగదురహిత లావాదేవిలు చేయాలని, అలాగే రైతులు వారి పంటలపై తీసుకున్న రుణాలకు ఏడాదిలోపు రెన్యువల్ చేసుకొని వడ్డీపై రాయితీ పొందాలన్నారు. ప్రతి ఒక్కరు డిజిటల్ సేవలను వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మీడియా కళాసంస్థ ప్రతినిధులు మురళీ, శశికాంత్, బ్యాంక్ అధికారులు ఋషేంద్ర, వరలక్ష్మి, బ్యాంక్ మిత్ర , పట్టణ మహిళలు, రైతులు పాల్గొన్నారు.

## 15న జిల్లా రోలర్ స్కేటింగ్ ఎంపిక పోటీలు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లా రోలర్ స్కేటింగ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా రోలర్ స్కేటింగ్‌సంఘం కార్యదర్శి బైరెడ్డి పక్కిరెడ్డి, ఉపాధ్యక్షుడు సునిల్‌కుమార్ తెలిపారు. జిల్లా ఎంపిక పోటీలను ఈ నెల 15న ఆదివారం కర్నూలు ఔట్‌డోర్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల స్కేటింగ్ క్రీడాకారులు ప్రవేశ రుసుం చెల్లించి పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. మరన్ని వివరాల కోసం 9010501082 నెంబరును సంప్రదించాలన్నారు.

## వేలూరును సత్కరించిన కర్నూలు కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్



సన్మానిస్తున్న దృశ్యం

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వేలూరు శ్రీనివాసరెడ్డిని కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా ఓబీసీ చైర్మన్ కాసింవల్లి బుధవారం సత్కరించారు. పులివెందుల కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి వెళ్లిన కాసిం వల్లి ఆ పార్టీ పులివెందుల ఇన్చార్జిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారు ఇరువురు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సంబంధించి చర్చించారు. పులివెందుల నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధి కార్యక్రమాల గురించి వేలూరు శ్రీనివాసరెడ్డి కాసిం వల్లికి వివరించారు. పులివెందులలోని బీసీల పరిస్థితులు స్థితిగతుల గురించి కాశీం వల్లి శ్రీనివాసరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. బీసీలు రాజకీయంగా ఆర్థికంగా ఎలా ఎదగాలి అన్న అంశాలపై చర్చించి ఓబీసీలను కాంగ్రెస్ పార్టీలో మరింత మందిని చేర్చుకొని పార్టీ అభివృద్ధికి ఓబీసీల అభివృద్ధికి ఏ కార్యక్రమాలు చేస్తే బాగుంటుంది అన్న అంశంపై వారు చర్చించుకున్నారు పులివెందుల మైనారిటీ సెల్ అధ్యక్షులు భాష ,శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికైన శ్రీ శాంతినికేతన్ స్కూల్ విద్యార్థి



విద్యార్థినిని అభినందిస్తున్న స్కూల్ చైర్మెన్ సుధాకర్

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల తొమ్మిది తేదీన స్థానిక ఎస్పీజీ గ్రౌండ్స్ నిర్వహించిన యోగా పోటీలలో నంద్యాల క్రాంతినగర్‌కు చెందిన శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థి టి.ఎన్.ధర్మసాయి తేజ అండర్ -17విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా శ్రీ శాంతినికేతన్ మరియు శ్రీసంకల్ప్ విద్యాసంస్థల చైర్మన్ సుధాకర్ ఎంపిక కాబడిన విద్యార్థికి తమ విద్యా సంస్థలో అభినందన సభ ఏర్పాటు చేసి, అభినందించారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మెన్‌సుధాకర్ మాట్లాడుతూ ఇలాంటి క్రీడల వల్ల విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం, మానసిక పరిణతి పెరుగుతాయన్నారు. ఇలాంటి రాష్ట్రస్థాయి ,దేశస్థాయి అవకాశాలను అందిపుచ్చుకోవడం వల్ల ఉద్యోగ సాధనలో ఇవి ఎంతగానో తోడ్పడతాయన్నారు. అంతేకాకుండా తమ విద్యార్థులను ఇలాంటి కార్యక్రమాలకు నిరంతరం సన్నద్ధంగా ఉంచుతామన్నారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థికి ఉత్తమ శిక్షణను ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమములో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష



**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** ప్రజల ఆరోగ్యంకోసమే ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిపి వీరభద్రుడు మండల కన్వీనర్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ తులసమ్మ అధ్యక్షతన బుధవారం చాగలమర్రి పట్టణంలోని ఒకటవ సచివాలయ పరధిలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలకు స్త్రీవ్యాధి నిపుణురాలు షబ్నం, ఈఎన్‌టి చంద్రశేఖర్ రెడ్డి,కంటి వైద్య సహాయకురాలు సౌజన్య,స్థానిక వైద్యాధికారులు అంజలి,శివమోహన్‌లు పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమం లో సర్పంచ్ తులశమ్మ, ఉప సర్పంచ్ సోహేల్, తహసీల్దారు సుభద్రమ్మ, ఎంపీడీవో మహబూబ్ దౌలా,ఈఓఆర్‌డి సుదర్శన్ రావు, వైస్ ఎంపిపి రఫి,మండల కన్వీనర్ కుమార్ రెడ్డి,జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి, వార్డు సభ్యులు ఖాజాభీ,షబ్బీర్,సిహెచ్ఓ రమణమ్మ,హెల్త్‌ఎడ్యుకేటర్ వెంకటమ్మ, సూపర్‌వైజర్‌లు లింగారెడ్డి,సీతారాముడు,ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నర్షిధాబేగం వైద్య,ఆరోగ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ శిబిరంలో 456 మందికి వైద్య పరీక్షలు చేశారు. 182 పురుషులు,276 స్త్రీలు,127 వివిధ రకాల పరీక్షలు చేశారు. 91కంటి పరీక్షలు నిర్వహించి,16 కంటి అద్దాలను ఉచితంగా పంపిణీ చేశారు. 19 మందిని మెరుగైన చికిత్స నిమిత్తం ఆళ్లగడ్డ నంద్యాల ఆసుపత్రులకు రెఫర్ చేశారు. 34 మంది స్కూల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందుల అందజేశారు. పలు రకాల జబ్బులకు పరీక్షలు నిర్వహించడం జరిగిందని వారికి తెలిపారు.

## రాష్ట్రస్థాయి పోటీల్లో పతకాలు సాధించాలి

**– జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి లక్ష్మయ్య**



పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** రానున్న రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా క్రీడాకారులు రాణించి పతకాలు సాధించాలని జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి లక్ష్మయ్య అన్నారు. బుధవారం స్థానిక ఔట్‌డోర్ స్టేడియంలో జరిగిన ఫుట్‌బాల్, సాఫ్ట్‌బాల్, తైక్వాండో, లాన్‌టెన్నిస్ క్రీడాంశాలకు సంబంధించి జిల్లా జట్ల ఎంపిక కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ జట్ల ఎంపిక ప్రకియలో పారదర్శంగా వ్యవహరించి నైపుణ్యం గల క్రీడాకారులను జిల్లా జట్లకు ఎంపిక చేయాలన్నారు. విద్యార్థులు తమ పాఠశాల నుంచి మిడ్‌డే మీల్స్ అక్విటన్స్ తీసుకవచ్చి మధ్యాహ్న భోజనం తినాలన్నారు. జిల్లాలో త్వరలో జరుగనున్న అండర్-17 రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ క్రీడా పోటీల్లో జిల్లా జట్టు మంచి ప్రతిభ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి వెంకటేశ్వర్లు, స్కూల్‌గేమ్స్ అసిస్టెంట్ సెక్రటరీలు, శేఖర్, ఎంఎండి.బాష పాల్గొన్నారు.

## చంద్రబాబుకు మద్దతుగా రక్తంతో రాసిన కార్యకర్త..!



రక్తంతో వ్రాస్తున్న టీడీపీ కార్యకర్త

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా ఎమ్మిగనూరులో మాజీ ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలో టీడీపీ కార్యకర్త బాబుతో మేము సైతంలో భాగంగా అరెస్టును ఖండిస్తూ తన రక్తంతో బోర్డుపై చంద్రబాబును విడుదల చేయాలని నిరసన తెలిపాడు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు రాష్ట్రంలో కొనసాగుతున్న వైసీపీ అరాచక పాలనకు రోజులు దగ్గరపడ్డాయని, చంద్రబాబుపై ఎన్ని తప్పుడు కేసులు పెట్టిన అవినీతి మరక అంటించ లేరన్నారు. చంద్రబాబు, లోకేష్‌లనుప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓరువలేక పోతున్నారన్నా రు. రాక్షస ప్రభుత్వం ఆగడాల నుండి ప్రజలను రక్షించేందుకు, రాష్ట్ర భావితరాల భవిష్యత్తు కోసం పోరాటాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఉనికి కోసమే ఎమ్మెల్యే పై భూమా కిషోర్ రెడ్డి ఆరోపణలు

**గెలిపించిన ఓటర్లకు సమాధానం చెబుతాం**

**ఎమ్మెల్యే వరకు ఎందుకు నీవు నాకు పోటీకి సిద్ధమా .. ఎంపీపీ గజ్జల**



విలేకరులతో మాట్లాడుతున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ తాలూకా బిజెపిపార్టీలో భూమా కిషోర్ రెడ్డి ఉనికి కోసమే మా నాయకుడు శాసనసభ్యులు గంగుల నాని పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఆళ్లగడ్డ ఎంపీపీ గజ్జల రాఘవేంద్రరెడ్డి విమర్శించారు. బుధవారం ఆయన ఎమ్మెల్యే కార్యాలయావరణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలు తనను మర్చిపోతారని భూమాకిషోర్‌రెడ్డి ఎమ్మెల్యే పై బురద చల్లుతున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో ఎమ్మెల్యే గంగుల నాని ఆళ్లగడ్డ నియోజకవర్గంలో సంక్షేమానికి పెద్ద పీట వేశారన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ప్రజల్లోకి దూసుకెళ్తున్నారు. ప్రభుత్వం ప్రజలకు చేసిన అభివృద్ధిసంక్షేమం గురించి ఇంటింటికి వెళ్లి తెలియజేస్తున్నారాన్నారు. నీవు ఉనికి కోసం నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నావని నీవే పెద్ద తాగుబోతు అని ఆరోపించారు. 2014 ఎన్నికల సమయంలో మీ పిన్ని మరణించడం, తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో మీ బాబాయ్ నీవు తాగుబోతు అని టికెట్ ఇప్పించలేదన్నారు. గంగుల కుటుంబం జమిందార్ కుటుంబం అని అంటున్నామని ఎప్పటికీ గంగుల కుటుంబం జమిందార్ కుటుంబమే అని అన్నారు. నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ ఫండ్ కోసం వైకాపా నాయకులు కమిషన్ను అడుగుతున్నారని రుజువు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అభివృద్ధి సంక్షేమం ఆళ్లగడ్డ నియోజకవర్గంలో జరగలేదని నీవు అంటున్నావని అదే రిఫ్రెండంగా ఎంపిటిసి కి నేను రాజీనామా చేస్తానని, నాపై నీవు పోటీకి నిలబడెందుకు సిద్ధమా అని అన్నారు. గెలిచి ప్రజల్లో నీ సత్త చాటాలని సవాల్ చేశారు. గంగుల కుటుంబం వెంట మేము సైనికులుగా పనిచేస్తామన్నారు. మసి గుడ్డలు కాల్చి వేసి మా ముఖంపై వేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. ఎమ్మెల్యేగా నీవు పోటీ చేసేందుకు అర్హత ఉందా అని ప్రశ్నించారు. ప్రతి ఒక్కరికి జవాబుదారీ ఘనంగా గంగుల కుటుంబం పనిచేస్తుందన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నాయిబ్ రసూల్, కౌన్సిలర్ గొట్లురు సుధాకర్ రెడ్డి, కెడిసిసి బ్యాంక్ డైరెక్టర్ నాసారీ వెంకటేశ్వర్లు, మున్సిపాలిటీ వైకాపా ఇంచార్జి గోపవరం నరసింహారెడ్డి, యాదవాడ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిత్రలేఖనం పోటీల్లో గెలుపొందిన విద్యార్థికి బహుమతి ప్రధానం

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:** మండల కేంద్రమైన కొలిమిగుండ్లలోని కస్తూరిబా గాంధీ విద్యాలయం విద్యార్థులు చిత్రలేఖ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు డి.ఆర్.వొ పుల్లయ్య అందజేశారు. కస్తూరిబా స్కూల్ ఇంచార్జి ఎస్.వొ మహబూబ్ జాను సహకారంతో కస్తూరిబా స్కూల్‌లోనే సైన్స్ టీచర్ మల్లిక ఆధ్వర్యంలో కస్తూరిబా స్కూల్‌లోనే విద్యార్థులను నంద్యాల పట్టణంలోని మున్సిపల్ టౌన్ హాల్ నందు నంది విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రవేటు పాఠశాలల విద్యార్థులకు ఇత్రలేఖ పోటీలకు తీసుకొని వెళ్లగా కొలిమిగుండ్ల విద్యార్థినీ సౌజన్యకి బహుమతి గెలిచారు.



## రాష్ట్ర స్థాయి కరాటే స్కూల్‌గేమ్స్‌కు ఎంపికైన శ్రీసుధ సిబిఎస్ఈ విద్యార్థినీలు




విద్యార్థినీలను, కరాటే మాస్టర్ రమణను అభినందిస్తున్న స్కూల్ యాజమాన్యం

**డోన్, మేజర్‌న్యూస్:** కర్నూలు నగరంలో ఈనెల 10వ తేదిన అవుట్‌డోర్ స్టేడియం నందు నిర్వహించిన జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ ఎంపికలలో కరాటే విభాగంలో డోన్ పట్టణానికి చెందిన శ్రీసుధ సిబిఎస్ఈ స్కూల్ నందు 7వ తరగతి చదువుతున్న సాత్విరెడ్డి(30కేజిల విభాగంలో), తన్విరెడ్డి(35కేజిల విభాగంలో) పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైయ్యారని కరాటే మాస్టర్ రమణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం స్కూల్ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమం నందు రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైన విద్యార్థినీలు సాత్విరెడ్డి, తన్విరెడ్డి, అందుకు శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్ రమణను స్కూల్ ప్రిన్సిపాల్ రంజన్, కోఆర్డినేటర్ హెబ్సిబా, పాఠశాల గౌరవ అధ్యక్షులు సుదర్శన్, పాఠశాల ఉపాధ్యాయులు అహ్మద్‌నవాజ్‌లు అభినందించారు.

## ప్రాచీన కట్టడాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది – సబ్ కలెక్టర్

**ఆదోని, మేజర్‌న్యూస్:** ప్రాచీన కట్టడాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయ చాంబర్‌లో రెవిన్యూ, సర్వే, మున్సిపల్, అర్కియాలజీ, షాహీ జామీయా మసీదు పరిసరాల్లో జరుగుతున్న కట్టడాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, 500 సంవత్సరాల క్రితం నిర్మించిన ప్రాచీన కట్టడాలైన మసీదును కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని, మసీదు పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న కట్టడాలపై అధికారులు విచారణ చేపట్టి నివేదికను ఉన్నతాధికారులకు పంపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రజినీకాంత్‌రెడ్డి, మండల సర్వేయర్ రమణ, మున్సిపల్ అసిస్టెంట్ సిటి ప్లానర్‌శ్రీనివాసులు, షాహీ జామీయా మసీదు పెద్దలు సౌదీ రవూఫ్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్

## ఆయకట్టు పంటలు ఎండిపోతున్నాయి.. నీరు వదలండి

**- వెయ్యి ఎకరాల్లో ఎండుతున్న పంటలు**

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** తుంగభద్ర దిగువ కాలువ కింద ఆయకట్టు భూముల్లో సాగు చేసిన పంటలు ఎండి పోతున్నాయి వాటికి నీరు విడుదల చేయాలని డిపే86, పీడీ కాలువల- కింది ఆయకట్టు రైతులు కోరుతున్నారు. బుధవారం గోనెగండ్లలోని ఎల్లెల్సీ కాలువ కార్యాలయం దగ్గర గంట పాటు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయకట్టు రైతులు మాట్లాడుతూ గత కొంత వారాలుగా ఇరిగేషన్ ఏఈ కాలువలో వచ్చే నీటిని చిన్న కాలువలకు వారబంది పద్ధతి ప్రకారం నీటిని వదులు తున్నారు. అయితే నీరు విడుదల అయ్యే సమయంలో నానాయకట్టు దారులు కాలువలకు గాలి వైపులు వేసుకొని కాలువ నీటిని తమ నానాయకట్టు పొలంలో వేసిన పంటలకు మళ్లిస్తున్నారు. దీంతో ఆయకట్టు పొలాలలో సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయని రైతులు వాపోయారు. దాదాపు వెయ్యి ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయని వారు తెలిపారు. ఇప్పటికైన అధికారులు స్పందించి ఆయా టకట్టు పొలాలకు నీరు అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోనెగండ్ల, కులుమాల, గ్రామలతో పాటు పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.



గోనెగండ్ల ఎల్లెల్సీ కార్యాలయం దగ్గర నిరసన తెలుపుతున్న ఆయకట్టు రైతులు

## రెండోరోజు వివోఏల ధర్నా


డీఆర్వోకు వినతిపత్రం అందజేస్తున్న వివోఏలు

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** ఏపీ వెలుగు వివోఏల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రెండోరోజు 36గంటల ధర్నా, వంటవార్పులో భాగంగా 500 మందికి పైగా పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజులు ప్రారంభించారు. జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, బాలవెంకట్, జిల్లా నాయకులు రత్నయోయ, ఏపీ వెలుగు వివోఏల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సోమన్న, తిరుపతయ్య, భాస్కర్, శంకరయ్యలు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యల పరిష్కారం చేయకుండా గత నాలుగు సంవత్సరాలుగా నిర్లక్ష్యం చేస్తుందని ఇప్పటికైనా వివోఏల సమస్యలను పరిష్కరించాలని, రాబోయేది ఎన్నికల కాలమే గుర్తు పెట్టుకోవాలని లేకుంటే వైసీపీ ప్రభుత్వానికి వివోఏలంతా బుద్ది చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అనంతరం డీఆర్వో పుల్లయ్యకు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు.

## విద్యుత్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన విద్యుత్ ఏడి


మహానంది విద్యుత్ సబ్ స్టేషన్‌లో తనిఖీలు చేస్తున్న ఏడి

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది విద్యుత్ సబ్ స్టేషన్‌లోని కార్యాలయంలో నంద్యాల ఏడి సతీష్‌కుమార్‌రెడ్డి తనిఖీ చేశారు. బుధవారం కార్యాలయంలో తనిఖీ చేసిన ఆయన పలు రికార్డులను పరిశీలించారు. వ్యవసాయ రంగానికి అందిస్తున్న విద్యుత్ సరఫరా పై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలకు కానీ విద్యుత్ సరఫరా విషయంలో ఏమైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. వెంటనే పరిష్కరించేందుకు పరిష్కార మార్గం చూపుతానన్నారు. సాంకేతిక కారణాలతో రెండు, మూడు రోజులుగా అంతరాయం ఏర్పడుతుందని, త్వరలోనే పూర్తి స్థాయిలో విద్యుత్ అందించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఈ తనిఖీల్లో మహానంది ఎఇ ప్రభాకర్‌రెడ్డి, సిబ్బంది శివశంకర్ పాల్గొన్నారు.

### వలసలను నివారించి
## ఉపాధి హామీ పథకం పనులను కల్పించాలి


ధర్నా చేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

**పత్తికొండ టౌన్, మేజర్‌న్యూస్ :** వలసలను నివారించి ఉపాధి హామీ పథకంలో పనులను కల్పించాలని సీపీఎం మండల కార్యదర్శి రంగారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి నరసన్న డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద వారు ధర్నా చేపట్టారు. అనంతరం వ్యవసాయ మండల అధ్యక్షులు బుజులు అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సకాలంలో వర్షాలు కురవక, వ్యవసాయ పనులు లేక గుంటూరు, బెంగుళూరు వంటి ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారు. వలసలను నివారించి పనులను కల్పించాలని, పనులు చేసిన కూలీలకు వారంలోగా వేతనాలు ఇవ్వాలని, చాలా గ్రామాల్లో జాబ్ కార్డులు తొలగిస్తున్నారన్నారు. దరఖాస్తు చేసుకున్న వారందరికి జాబ్ కార్డు ఇవ్వాలని, తొలగించిన జాబ్ కార్డులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అనంతరం జూనియర్ అసిస్టెంట్ దస్తగిరికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దస్తగిరి,గోపాలు, రాముడు, వెంకటేష్ రెడ్డి, ఉపాధి హామీ మేటీలు, తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలందరూ ఆరోగ్య శుద్ధి కేంద్రాలను
## సద్వినియోగం చేసుకోవాలి
### – జిల్లా నోడల్ అధికారి


కేంద్రాలను తనిఖీ చేస్తున్న జిల్లా నోడల్ అధికారి

**ఆస్పరి, మేజర్‌న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలందరూ తమ ఆరోగ్యాలను బాగుండాలని రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాలను శ్రీకారం చుట్టిందని జిల్లా నోడల్ అధికారి బాల మురళీకృష్ణ పేర్కొన్నారు. బుధవారం ఆస్పరి మండల పరిధిలోని నగరూరు గ్రామంలో సర్పంచు దుర్గప్పగారి సావిత్రమ్మ అధ్యక్షతన ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కేంద్రాలను జనరల్ డాక్టర్ రఘురామిరెడ్డి, బాలకృష్ణారెడ్డి, స్త్రీ వ్యాధి నిపుణులు డాక్టర్ కల్పన, మాధవిలత, చిన్నపిల్లల డాక్టర్ కృష్ణలు రోగులకు వైద్య చికిత్సలు చేశారు. గ్రామంలోని ప్రజలందరికి బీపీ, షుగర్ పరీక్షలతోపాటు హెల్త్ పరీక్షలు, తదితరపరీక్షలు నిర్వహించారు. అనంతరం మందులను పంపిణీ చేశారు. ఈ కేంద్రాలను నోడల్ అధికారి తనిఖీ చేశారు. కేంద్రాల్లో ఎంతమందికి వైద్య చికిత్సలు చేశారనే విషయంపై ఆరా తీశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, జిల్లా 456 సచివాలయాలు ఉన్నాయని, ఇప్పటిదాక రూరల్, అర్బన్ కేంద్రాల్లో మాత్రమే జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాలు జరుగుతున్నాయని, గురువారం నుండి సీఎం అదేశాల మేరకు వార్డు సచివాలయాల్లో కూడ జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యాల కోసం వైద్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ రాముడు, మాజీ ఎంపిటీసీ మురళీమోహన్, పంచాయతీ సెక్రటరీ వెంకటేష్, ఆర్.ఐ గోవిందరాజులు, విద్యాకమిటీ ఛైర్మన్ రవి, ఎఎన్ఎం సుజాత తదితరులు పాల్గొన్నారు.

## రూ.20 లక్షలతో నూతనంగా డ్రైనేజీల నిర్మాణం



నూతనంగా నిర్మించిన డ్రైనేజీలను ప్రారంభించిన ఎమ్మెల్యే శిల్పా రవి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని 7వ వార్డు ఫరూక్‌నగర్‌లో కౌన్సిలర్ కలాంబాషా ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వంలో ప్రజల నుంచి వచ్చిన డ్రైనేజీ సమస్యలను ఎమ్మెల్యే శిల్పా రెడ్డికి వివరించడం జరిగింది. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఇచ్చిన మాటను నేడు నూతన డ్రైనేజీలకు రూ.20లక్షలతో ఎమ్మెల్యే శిల్పా, ఎమ్మెల్సీ ఇషాక్‌బాషాలు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గడపగడపలో ప్రజలకు ఇచ్చిన మాటను నేడు నెరవేర్చడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తయిన తరువాత రూ.20లక్షలు కేటాయించడం జరిగిందని అందులో వార్డుల్లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తున్నామని ఇంతటి గొప్ప కార్యక్రమం ఏర్పాటు చేసి నంద్యాల నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న సీఎంకు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో చైర్‌పర్సన్ మాబున్నీసా, వైస్ చైర్మన్ పాంషావలి, సుబ్బరాయుడు, గన్నికరీమ్, తదితరులు పాల్గొన్నారు.

## భూకబ్జాదారులను వదలం
### – భూ కబ్జాదారుల సూత్రధారి సాయిప్రసాద్‌రెడ్డే...
### – మాజీ టీడీపీ ఇంచార్జీ కృష్ణమ్మ


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ టీడీపీ ఇంచార్జీ కృష్ణమ్మ

**ఆదోని రూరల్, మేజర్‌న్యూస్ :** ఆదోనిలో పేద ప్రజలను పొట్టకొట్టి... కష్టపడి సంపాదించుకున్న ప్రజల భూములను కబ్జాలకు పాల్పడుతున్న భూ కబ్జాదారులను వదిలిపెట్టేది లేదని మాజీ టీడీపీ ఇంచార్జీ గుడిసె కృష్ణమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. భూ కబ్జాదారులకు సూత్రదారి సాయిప్రసాద్‌రెడ్డేనని, ఎమ్మెల్యే అండదండలతోనే వైసీపీ మూకలు పట్టణ నలుమూలల భూకబ్జాలకు పాల్పడుతున్నారని ఆమె ఆరోపించారు. 2024లో టీడీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే సిట్ ఏర్పాటు చేసి భూ కబ్జాదారులను కటకటాలకు పంపుతామని బాధితులకు న్యాయం చేస్తామన్నారు. గ్రామాల్లో కూడ గడప గడపలో ప్రజలు ఎమ్మెల్యేను నేరుగా నిలదీస్తున్నారని, తనయుడిని సైతం ప్రజలు ప్రశ్నిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే, భూ కబ్జాదారులైన వైసీపీ మూకలను వెంట వేసుకోవడం మానుకోవాలని, బాధితులకు న్యాయం చేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి మురళీ, బీసీసెల్ రాష్ట్ర మాజీ కార్యదర్శి వీఎం గోపాల్, బీసీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

## బాలికలను చదివిస్తే ఎందరినో గొప్పవారుగా చేస్తారు


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్టేట్ మేనేజర్ ప్రగతిరెడ్డి


సమాజంలో బాలికల పరిస్థితులపై అభినయంతో వివరిస్తున్న విద్యార్థినులు

**నంద్యాలకల్చరల్, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని శ్రీరామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాలలో బుధవారం అంతర్జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల చైర్మన్ రామకృష్ణారెడ్డి, ఎస్టేట్ మేనేజర్ ప్రగతిరెడ్డిలు హాజరయ్యారు. ఈసందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ సమాజంలో బాలికల పరిస్థితులు, సమాజంలో వారు పోషించే పాత్రల గురించి వివరించారు. బాలికల అవసరం సమాజానికి ఎంతో ఉందని వారిని చదివిస్త ఎందరో గొప్పవారిగా తీర్చిదిద్దబడతారని తెలిపారు. బాలురు, బాలికలకు సమానమైన హక్కులు ఉండాలని బాలికలు వారి హక్కులను తెలుసుకోవాలని అవి అతిక్రమించినప్పుడు వార వాటిని తిరిగి తెచ్చుకోగలగాలని వాటికోసం అవగాహ సదస్సులను నిర్వహించాల్సిన బాధ్యత మన అందరిది అని తెలిపారు.

ప్రగతి మాట్లాడుతూ తన నిజ జీవితంలో జరిగిన సంఘటన పంచుకున్నారు బాలికలపై జరిగే గృహహింస, అత్యాచారాలు ఇంకా తగ్గవలసి ఉందని తెలిపారు. బాలికలు చదువుకొని స్వతంత్రంగా ఉండగలగాలని అప్పుడే వారికి అన్ని లభిస్తాయన్నారు. బాలికలు పడుతున్న కష్టాలపై నృత్యాన్ని చక్కగా ప్రదర్శించారు.

### ఎల్లార్తి ఉరుసు ఉత్సవాలకు వచ్చే భక్తులకు
## ఉచిత వైద్య సదుపాయం

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** హొళగుంద మండలం ఎల్లార్తి గ్రామంలో కొలువైన హజరత్ శేక్షావలి,హజరత్ షాషావలి తాతల ఉరసు ఉత్సవాలకు వచ్చే భక్తులకు సర్పంచ్ చాముండేశ్వరి ఆధ్వర్యంలో భక్తులకు సౌకర్యాలు కల్పించారు.బుధవారం రాత్రి నుండి గురవారం తెల్ల వారి జాముని వరకు గంధోత్సవం,ఉరసు ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఉచిత వైద్యా సదుపాయం,మంచి నీటి


భక్తులకు ట్యాంకర్ ద్వారా మంచి నీటిని అందిస్తున్న గిరి


ఉచిత వైద్యా శిబిరం ఏర్పాటు చేసిన దృశ్యం

కోసం ట్యాంకర్లును ఏర్పాట్లు చేశారు.పారిశుద్ధ్యం నివారణ పనులు చేపట్టారు.వీధి లైట్లు బిగించారు.ఈ కార్యాక్రమంలో యువ నాయకులు ఎస్‌కేగిరి,దర్గప్ప పాల్గొన్నారు.

**ఎల్లార్తి ఉరుసు ఉత్సవాలకు భారీ పోలీసు బందోబస్తు:**

హొళగుంద మండలం ఎల్లార్తి గ్రామంలో కొలువైన హజరత్ శేక్షావలి,హజరత్ షాషావలి తాతల ఉరసు ఉత్సవాలకు భారీ పోలీసు బంధోబస్తును ఏర్పాటు చేశారు.కర్నూల్ జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆధ్వర్యంలో పత్తికొండ డిఎస్పీ శ్రీనివాసరెడ్డి,ఆలూరు సిఐ వెంకటేశ్వర్లు,హొళగుంద ఎస్ఐ శ్రీనివాసులు పర్యవేక్షణంలో 100 మంది పోలీసులతో బంధోబస్తును ఏర్పాటు చేశారు.ఉరసు ఉత్సవాల్లో ఎలాంటి ఆంవాఛనీయ సంఘటనలు చోటుచేసుకో కుండా ఉండేందుకు భారీ పోలీసు బంధోబస్తును ఏర్పాటు చేశారు.

# ప్రజల ఆరోగ్యమే జగనన్న లక్ష్యం

## – శిల్పా భువనేశ్వరరెడ్డి



చిన్నారికి పిండి వంటకాలు తినిపిస్తున్న దృశ్యం

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని అనారోగ్య బాధితులందరికి ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారని శ్రీశైల నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త శిల్పా భువనేశ్వరరెడ్డి అన్నారు. అందులో భాగంగా బుధవారం మండలంలోని చిన్నదేవళాపురం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న శిల్పా భువనేశ్వరరెడ్డి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆంధ్ర రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ఆయన సంకల్పం చేశారని తెలిపారు. ఈ వైద్య శిబిరాల్లో అనుభవజ్ఞులైన డాక్టర్ల చేత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేయడం జరుగుతుందన్నారు. బిపి, షుగర్, ఇసిజి, కంటి పరీక్షలు, గర్భిణీలకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి పట్టణాల్లోని ప్రభుత్వ వైద్యశాలలకు పంపించడం జరుగుతుందన్నారు. కాబట్టి జగనన్న ప్రవేశ పెట్టిన ఈ కార్యక్రమానికి ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని తెలియజేశారు. అంతకు ముందు గర్భిణీ స్త్రీలకు అంగన్‌వాడీ కేంద్రాల బాలామృతం , ఇతర పదార్థాలతో 25 రకాల పిండి వంటకాలను ఐసిడిఎస్ సిబ్బంది తయారు చేసి అక్కడికి వచ్చిన వారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, వైస్ ఎంపిపి రాగాల రమణ, జేసిఎస్ కన్వీనర్ ముడిమేల పుల్లారెడ్డి, సర్పంచ్ ఆవుల పాటి మధు , వైసీపీ నాయకులు సుబ్బారెడ్డి, ప్రత్యేక అధికారి సోమేశ్వరీ, డా. కిరణ్‌కుమార్, డా. దినేష్‌కుమార్, రంజిత కుమారి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఉమాదేవి, ఎఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అందరికీ మెరుగైన వైద్యం



మందులు పంపిణీ చేస్తున్న దృశ్యం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందించేందుకే సీఎం వైఎస్‌జగన్ ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారని జేసీఎస్ మండల కన్వీనర్ లోటరీ బాష అన్నారు. బుధవారం మండలంలోని లొద్దిపల్లె గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. లోటరీబాష మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల వద్దకే వచ్చి వైద్యులు వైదయం అందించడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలంలో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో సీఎం, ఎమ్మెల్యేను తిరిగి గెలిపించుకుందామన్నారు. అనంతరం ప్రజలకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ శ్రీరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ కోటకొండ తిప్పన్న, కర్నూలు పీడీ అమర్నాథ్‌రెడ్డి, ఎంపీడీఓ శివనాగప్రసాద్, తహసీల్దార్ శివప్రసాద్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ పుష్పమ్మ, ఎంపీటీసీ నాగశిరీష, వైసీపీ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, పుల్లారెడ్డి, నాగేశ్వర రెడ్డి, భద్రారెడ్డి, రఘురాంరెడ్డి, బైరాపురం గోపాల్‌రెడ్డి, రెడ్డిపోగు మంజుల పాల్గొన్నారు.

# జగనన్న సురక్షతో ప్రజల వద్దకే వైద్యం



మాట్లాడుతున్న వక్తలు

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల ఇంటి వద్దకే జగనన్న సురక్షతో వైద్యం అందుతుందని వైద్యాధి కారులు డాక్టర్‌ప్రవీణ్‌కుమార్, డాక్టర్ హరిత అన్నారు. బుధవారం జొన్నగిరి గ్రామంలో వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ సోమశేఖర్‌రెడ్డి, మండల పరిషత్‌ఉపాధ్యక్షుడు ఎర్రనాగప్ప, విద్యాకమిటీ చైర్మన్ గుంత రఘులు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సావిత్రి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైదాధికారులు మాట్లాడుతూ వైద్య సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు గత 15రోజుల నుంచి జొన్నగిరి గ్రామంలో ఇంఇంటికి వెళ్లి ప్రజల ఆరోగ్య స్థితిగుతలపై వివరాలు సేకరించారన్నారు. వీరిలో అనారోగ్యంతో ఉన్నవారికి వైద్యపరీక్షలు చేయడం, వారికి అవసరమైన మందులు అందించడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గోపాల్ పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థుల ఎంపిక

**ఆస్పరి, మేజర్‌న్యూస్ :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కైరుప్పుల విద్యార్థినీలు నంద్యాలలో జరిగిన జిల్లా స్థాయికబడ్డీ పోటీల్లో మంచి ప్రతిభ కనపరిచి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు అండర్ 17 విభాగంలో ఓమేశ్వరి, అండర్ 14 విభాగంలో అనీత ఎంపిక కావడం జరిగింది. బుధవారం ప్రధానోపాధ్యాయులు షేక్ అహ్మద్, వ్యాయామ ఉపాధ్యాయులు రామాంజనేయులు మాట్లాడుతూ, విద్యార్థులు చదువుల్లో కాకుండా క్రీడల్లో కూడ రాణించి ఉన్నత స్థాయికి ఏదగాలని కోరారు.

# ఉపాధి పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలి

## – డ్వామా పీడీ అమర్నాథ్‌రెడ్డి



మాట్లాడుతున్న డ్వామా పీడీ అమర్నాథరెడ్డి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** గ్రామాల్లోని కూలీలు ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని డ్వామా పీడీ అమర్నాథరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని లొద్దిపల్లె గ్రామంలో ఎంపీపీ తిప్పన్న అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ అమర్నాథరెడ్డి మాట్లాడుతూ కూలీలు వలసలు వెళ్లకుండా ఉన్న గ్రామంలోనే పనులు చేసుకునేందుకు ప్రభుత్వం ఉపాధి పనులు కల్పిస్తుందన్నారు. వాటిని కూలీలు వినియోగించుకోవాలన్నారు. ఉపాధి పనుల్లో రైతులకు ఉపయోగపడే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అనంతరం పీడీ జగనన్న హౌసింగ్‌కాలనీ సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ మల్లికార్జున, ఎంపీడీవో శివనాగప్రసాద్, ఏపీవో కుమార్‌సాయినాథ్, ఈసీ మధు, టీఏ శాంతి, భూపాల్, ఎఫ్ఏలు రామక్రిష్ణ, నరేష్ పాల్గొన్నారు.

# వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా బ్రో–ది అవతార్

## – ఈ ఆదివారం సాయంత్రం 6గంటలకు మీ జీ తెలుగులో!




బ్రో సినిమా లోగో

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** ఆసక్తికరమైన సీరియల్స్‌తోపాటు వినోదభరితమైన సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు ఈ వారం మరో బ్లాక్‌బస్టర్ సినిమాతో మీ ముందుకు రానుంది. మెగా హీరో సాయిధరమ్‌తేజ్ పుట్టినరోజు సందర్భంగా పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్, సాయిధరమ్‌తేజ్ కలిసి నటించిన సూపర్ హిట్ సినిమా బ్రో–ది అవతార్ ను అక్టోబర్ 15 ఆదివారం సాయంత్రం 6 గంటలకు వరల్డ్ టెలివిజ్ ప్రీమియర్‌గా అందించేందుకు సిద్ధమైంది. ఈ సందర్భంగా పవర్ స్టార్ అభిమానులకు మరో సర్‌ప్రైజ్ చేసింది జీ తెలుగు హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డు, పీపుల్స్ ప్లాజా వద్ద అక్టోబర్ 10న మంగళవారం సాయంత్రం అభిమానులు, మీడియా సమక్షంలో యాభై నాలుగు అడుగుల పవన్‌కళ్యాణ భారీ కటౌట్‌ను ఆవిష్కరించింది. కామెడీ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా థియేటర్లలో విడుదలైన బ్రో ప్రేక్షకులన మెప్పించి సూపర్ హిట్స్ టాక్ అందుకుంది. ఈ సినిమాను ప్రముఖ దర్శకుడు సముద్ర ఖని రూపొందించారు. పవన్‌స్టార్ పవర్ ప్యాక్డ్ యాక్టింగ్‌తోబాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టిన ఈ సినిమా బుల్లితెర ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ఈ సినిమాలో పవన్‌కళ్యాణ్, సాయిధరమ్‌తేజ్‌లతోపాటు ప్రియాప్రకాష్ వారియర్, కేతికశర్మ, బ్రహ్మానంద, రాజాచెంబోల్, రోహిణి మొల్లెటి, తనికెళ్ళ భరణి కీలక పాత్రలు పోషించారు. వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా రానున్న బ్రో సినిమాను మీరూ మిస్సవకండి.!

# కేజీబీవీలో ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం



మాట్లాడుతున్న సీహెచ్‌ఓ అన్నపూర్ణ

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన తుగ్గలి కస్తూరిబా గాంధీ పాఠశాలలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీహెచ్‌ఓ అన్నపూర్ణ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో స్త్రీ పురుష బేదం లేకుండా చూడాలన్నారు. బాలికలకు చిన్న వయసులోనే వివాహం చేయం వల్ల భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం సూచించిన వయసులలో మాత్రమమే వివాహాలు చేయాలన్నారు. బాలికలు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ సాలమ్మ, సూపర్‌వైజర్ మహాలక్ష్మి, ఆరోగ్య కార్యదర్శి, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఓదార్చే మాటలిక చాలు,

# దళితుల బ్రతుకు భద్రతకై పోరు సైరన్

- డిసెంబర్ 4న జరిగే ఛలో ఢిల్లీని జయప్రదం చేయండి
- కెవిపియస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఆనంద్ బాబు




**కల్లూరు, మేజర్‌న్యూస్ :** ఓట్లు వచ్చినప్పుడు మాత్రమే మాట్లాడే ఓదార్పు మాటలు ఇక చాలని, దళితుల సమగ్ర అభివృద్ధి, బతుకు భద్రత కోసం దళితులంతా ఐక్యంగా పోరు సైరనూదుదామని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఆనంద్ బాబు పిలుపునిచ్చారు. బుధవారం కల్లూరు మండలం, పెద్దపాడు గ్రామం లో కెవిపిఎస్ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలలో భాగంగా కెవిపిఎస్ పతాకాన్ని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఆనంద్ బాబు ఎగరవేశారు. ముందుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కెవిపిఎస్ మండల నాయకులు ఎన్ చిరంజీవి అధ్యక్షతన జరిగిన పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఉద్దేశించి కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఆనంద్ బాబు, కాటికాపరి గుంతలు తీసే బేగరుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ జి కృష్ణ, చర్మకార వృత్తిదారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ చక్రపాణి మాట్లాడుతూ 75 సంవత్సరాల స్వతంత్ర భారతంలో నేటికీ దళితులు అంటరాని వాళ్ళుగా చూడబడుతూ అష్ట కష్టాలను ఎదుర్కొంటున్నా పాలకులకు పట్టడం లేదన్నారు. పథకాల పేరుతో ప్రభుత్వాలు వల్లే వేస్తున్న, నేటికీ దళిత పేటలు వెలివాడలు గానే, ఊరికి దూరంగా విసిరి వేయబడ్డట్టు, అభివృద్ధికి, ఆర్థికానికి ఆమడ దూరం లో ఉంచబడుతున్నాయన్నారు. పాలకులు ఎవరైనా. వారికి దళితులు కేవలం ఓట్లప్పుడు గుర్తొచ్చే మర మనుషులుగా మారిపోయారన్నారు. ఇక దొంతరల అభివృద్ధి చెల్లదని, బడ్జెట్లోనూ, అభివృద్ధిలోనూ, అవకాశాల్లోనూ మా వాటా మాకు చెల్లించి తీరాల్సిందే అన్న సమైక్య నినాదంతో మన బతుకుల భద్రత కోసం పోరు సైరన్ ఊదాలని వారు పిలుపునిచ్చారు. దళితుల్లో ఉన్న డప్పు కళాకారులకు, చర్మకారులకు పోరాడితే తప్ప పెన్షన్ కేటాయించలేదని, ఆ పెన్షన్ ను సైతం బిక్షగా చూస్తే సహించమన్నారు. అందరి పెన్షన్లు పెంచుతున్న రాష్ట్ర ప్రభుత్వం డప్పు కళాకారులకు పెంచలేదంటే ఇది వివక్ష కాదా అని వారు విమర్శించారు. డప్పు, చర్మకారులకు 5000 పెన్షన్ ఇవ్వాలన్నారు. మరో సామాజిక వృత్తిగా ఉన్న కాటి కాపరులను నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించి భృతిని కల్పించాలన్నారు. దళితుల అన్ని రకాల సమస్యల పరిష్కారానికై కోటి సంతకాలను దేశవ్యాప్తంగా సమీకరించి డిసెంబర్ 4న ఢిల్లీలో మహాధర్నాను నిర్వహిస్తున్నామన్నారు. డిసెంబర్ 4న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని సామాజిక శక్తులన్నీ ఐక్యంగా జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డప్పు కళాకారుల సంఘం నాయకులు దాసు, చిటికెల రాముడు, రత్నం, యేసు, మునిస్వామి, కాటికాపరి గుంతలు తీసే బేగరుల సంఘం నాయకులు సుంకన్న, మద్దిలేటి, చర్మకార వృత్తిదారుల సంఘం నాయకులు బీదన్న, చిన్న మద్దిలేటి, మహిళా నాయకులు లక్ష్మీదేవి, మిన్నమ్మ, శారద, సుంకులమ్మ, రామేశ్వరమ్మ, పార్వతమ్మ, గోవిందమ్మ, గంగమ్మ, శాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
గురువారం 12 అక్టోబరు 2023

# బుక్ కీపర్లు కాదు..కలెక్షన్ క్వీన్‌లు

**పొదుపు మహిళల నుండి రూ.200ల అక్రమ వసూళ్లు**
**ప్రభుత్వం పొదుపు మహిళలకు ఇచ్చిన రిటర్న్ అమౌంట్‌లో పొంతన లేని కారణాలతో డబ్బులు కట్..**
**కొందరు బుక్ కీపర్ల చేతివాటానికి ఇబ్బందులు పడుతున్న పొదుపు మహిళలు**
**నెలనెల వేలకు వేలు అక్రమంగా గడిస్తున్న కొందరు బుక్ కీపర్లు**

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః** మహిళలను ఆర్థికంగా, ఒకరిపై ఆధారపడకుండా వారి స్వశక్తితో ఎదగాలన్న సద్దుద్యేశ్యంతో ఆనాటి ప్రభుత్వాలు మహిళల కోసం పొదుపు సంఘాలను ఏర్పాటు చేశాయి.ఒక గ్రూపుకు ఏర్పడిన మహిళలకు ఈ పొదుపు సంఘాల ద్వారా ప్రభుత్వం కొంత మొత్తాన్ని నగదు, రాయితీ రూపంలో తక్కువ వడ్డీకి మహిళలకు రుణాలు ఇస్తుంది. అలాగే పశువుల కొనుగోళ్లకు, పెరటికోళ్లు పెంచుకోవడానికి, ఇతర చిన్నపాటి వ్యాపారాలు ఏర్పాటు చేసుకొని, స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా ఎదగాలన్న ముఖ్య ఉద్దేశ్యంతోనే పొదుపు సంఘాలను ఏర్పాటు చేశారు. ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు పొదుపు సంఘాలకు అధికారంలో ఉన్న ప్రతి ప్రభుత్వం మహిళలకు కొంత బడ్జెట్‌ను కేటాయిస్తూనే వస్తున్నాయి.ఈ పొదుపు సంఘాల నుండి రుణాలు పొందిన మహిళల కోసం రుణాలను వసూళ్ళు చేయడానికి, వారు పొదుపు కింద ఎంత సొమ్ము జమ చేస్తున్నారు, పొదుపులో తీసుకున్న రుణానికి ఎంత నగదు చెల్లిస్తున్నారో వంటి కార్యకలాపాలను ఎప్పటికప్పుడు రికార్డులలో నమోదు చేయడానికి బుక్‌కీపర్లను నియమించారు. బుక్‌కీపర్ల పని ఎప్పటికప్పుడు పొదుపు సంఘానికి సంబందించిన వసూళ్ళు, రుణాలకు సంబందించిన వడ్డీలు, పొదుపు చేసుకున్న సొమ్ముకు తగ్గ అన్ని వివరాలను రికార్డులలో నమోదు చేయాల్సి ఉంది. దీని కోసం బుక్ కీపర్లకు అదే పొదుపు సంఘాల ద్వారానే కొంత సొమ్మును ప్రభుత్వాలు చెల్లిస్తున్నాయి.కాని కొందరు బుక్ కీపర్లు వారి స్వలాభం కోసం, పొదుపు సంఘాలను అడ్డం పెట్టుకొని, నిరక్షరాస్యులైన మహిళలను ఆసరాగా చేసుకొని పొదుపు సంఘంలో చేతివాటాన్ని ప్రదర్శించి, నెలనెల వేలకువేలు అక్రమంగా గడిస్తున్నారు. వివరాలలోకి వెళితే నంద్యాల జిల్లా, డోన్ నియోజకవర్గంలోని ప్యాపిలి మండల కేంద్రంలో కొందరు బుక్‌కీపర్లు తమ చేతివాటాన్ని ప్రదర్శించి, పొదుపు మహిళలకు ప్రభుత్వం రిటర్న్ వేసిన వడ్డీల నుండి రూ.200లను అక్రమంగా వసూళ్ళు చేస్తున వైనం వెలుగులోకి వచ్చింది. గత నెల డోన్ నియోజకవర్గం కేంద్రంగా ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగ సభకు ప్యాపిలి మండలం నుండి కొందరు పొదుపు మహిళలు హాజరుకాలేదు. అయితే బహిరంగ సభకు రాని పొదుపు మహిళల నుండి కొందరు బుక్ కీపర్లు ఒక్కొక్కరి వద్ద నుండి రూ.200లు వసూళ్ళు చేశారు. ఇదేమని ప్రశ్నించిన మహిళలకు బుక్ కీపర్లు సిఎం సభకు రానందుకు ప్రభుత్వం నుండి తిరిగి వచ్చిన వడ్డీ రూ.1300లలో రూ.200లు పట్టుకుంటున్నామని నేరుగా మహిళలకే చెప్పడం గమనార్హం. అయితే ఇక్కడ మరో ట్విస్టు కూడా ఉందండోయ్. అదేమిటంటే సిఎం సభకు రావడానికి పొదుపు మహిళలకు కేటాయించిన బస్సులలో ఎక్కకుండా, మరో బస్సులో ఎక్కిన పొదుపు మహిళల నుండి కూడా రూ.200లను వసూళ్ళు చేయడం మరీ విడ్డూరమనే చెప్పాలి. అస్సలు సిఎం సభకు తప్పకుండా రావాలనాన ఆంక్షలు లేవని, ఎవ్వరి అభిమానంతో వారు రావచ్చొని, అందుకు మహిళల కోసం ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేశామంటు ఇటు అధికారులు, ప్రజాప్రతినిధులు ఒకవైపు చెబుతున్నా, ఇవేవి మాకు తెలీదు అన్నట్టు పొదుపు మహిళల నుండి బుక్‌కీపర్లు అక్రమంగా రూ.200లు వసూళ్ళు చేయడం ప్రస్తుతం మండలం మొత్తం చర్చనీయాంశంగా మారింది. ఈ విధంగా కొందరు బుక్‌కీపర్లు ప్రతి నెల పొదుపు మహిళల నుండి అక్రమంగా వసూళ్ళు చేస్తున్నది వేలలలో ఉందని ప్రజలు, పొదుపు మహిళలు సైతం బహిరంగంగానే చెప్పుకుంటున్నారు. అలాగే ప్రభుత్వం నుండి పొదుపు సంఘాలకు ఆయా పథకాల కింద విడుదలయ్యే ప్రతి దానిలో బుక్‌కీపర్లకు ఎంతోకొంత ఇచ్చుకోవడం పరిపాటిగా మారిందనే చెప్పాలి. దీంతో వచ్చిన కొద్ది రుణంలో ఇలా బుక్‌కీపర్లు మహిళల నుండి అక్రమంగా వసూళ్ళు చేయడం సిగ్గుచేటని ప్రజలు చర్చించుకుంటున్నారు.



ప్యాపిలి మండల మహిళా సమాఖ్య కార్యాలయం


ఏపిఎం కృష్ణమూర్తి

**వసూళ్ళు చేస్తున్న విషయం మా దృష్టికి వచ్చింది.. అలా వసూళ్ళు చేస్తున్నట్లు మాకు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం..ఏపిఎం కృష్ణమూర్తి :** గతనెల సిఎం సభకు రాని పొదుపు మహిళల నుండి రూ.200లు బుక్‌కీపర్లు వసూళ్ళు చేస్తున్న విషయం మా దృష్టికి వచ్చింది. అలా ఎవ్వరు కూడా సిఎం సభకు రాని మహిళల నుండి ఎటువంటి డబ్బులు వసూళ్ళు చేయ కూడదు, కాని ప్రభుత్వం నుండి పొదుపు మహిళలకు తిరి గి వచ్చిన వడ్డీలో బుక్ కీపర్లు అక్రమంగా వసూళ్ళు చేస్తు న్నారని మాకు ఎవ్వరైనా పొదుపు మహిళలు ఫిర్యాదు చేస్తే, వసూళ్ళకు పాల్పడిన బుక్‌కీపర్లపై శాఖపరంగా, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటాం.

## అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన టిడిపి నేతలు

**కర్నూలు,మేజర్‌న్యూస్ :**

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ కర్నూలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జిభరత్ ఆధ్వర్యంలో టిడిపి నేతలు కర్నూలు నగరంలో ని పాత బస్టాండులో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం చంద్రబాబుకు మద్దతుగా నినాదాలు చేశారు. దేశంలోనే మచ్చలేని నాయకుడు చంద్రబాబు నాయుడన్నారు. అన్యాయంగా చంద్రబాబు ను అరెస్టు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందన్నారు. రాజకీయంగా ఆయనను ఎదుర్కో లేక ఇలాంటి తప్పుడు కేసులు పెట్టారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఏం జరుగుతు ందో ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారన్నారు. ఎన్నికల్లో ప్రజలు సరైన విధంగా బుద్ధిచెబుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు నాగరాజు యాదవ్, మన్సూర్ ఆలీఖాన్, హమీద్, రాజ్యలక్ష్మి, శ్రీధర్, వినోద్ చౌదరి, రాజ్ కుమార్, బొల్లెద్దుల రామక్రిష్ణ, పాల్గొన్నారు.



అంబేద్కర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

## మహిళకు అత్యంత క్లిష్టమైన విపుల్స్ ప్రొసీజర్

**– ఆరోగ్యశ్రీలో పూర్తి ఉచితంగా సేవలు – కర్నూలు కిమ్స్ వైద్యులు జానకిరామ్ ఘనత**


మహిళ లక్ష్మిదేవి

**కర్నూలు సిటీ, మేజర్‌న్యూస్:** కామెర్లు అనుకుంటే అదికాస్త క్యానర్స్ కావడం, అది కూడా చాలా సంక్లిష్టమైన ప్రదేశంలో ఉండటంతో తీవ్రంగా బాధపడుతున్న ఓ మహిళకు కర్నూలు కిమ్స్ ఆసుపత్రి వైద్యులు అరుదైన శస్త్రచికిత్స చేసి ప్రాణాలు కాపాడారు.ఆమెకు వచ్చిన సమస్య, అందించిన చికిత్స తదితర వివరాలను కిమ్స్ ఆసుపత్రి కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ జానకిరామ్ తెలిపారు. నంద్యాల జిల్లా రుద్రవరం మండలానికి చెందిన లక్ష్మిదేవి అనే మహిళకు కామెర్లు తీవ్రస్థాయిలో వచ్చాయి. మొదట నంద్యాలలోని ఆసుపత్రుల్లో చూపించినా నయం కాకపోవడంతో కర్నూలు కిమ్స్ ఆసుపత్రికి తీసుకవచ్చారు. ముందుగా కామెర్లు తగ్గించేందుకు ఎండోస్కోపి చేసి స్టెంట్ వేసి తగిన మందులు ఇచ్చారు. అయితే మహిళకు విపుల్స్ ప్రొసీజర్ అనే క్యాన్సర్ వచ్చిందని గుర్తించారు. ఆమెకు ఆరోగ్య శ్రీ కింద ఉచితంగా వైద్యం అందించారు. అతి క్లిష్టమైన శస్త్రచిక్తిత్స నిర్వహించి మహిళ ప్రాణాలను కాపాడమన్నారు. మహిళకు పూర్తిగా నయం చేసిన డాక్టర్ జానకిరామ్‌కు, కిమ్స్ ఆసుపత్రి వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# బడిలో ఉండాల్సిన పిల్లలు బడి బయట..

- ఉపాధ్యాయులు లేక వెలవెలబోతున్న బాపులదొడ్డి పాఠశాల
- విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ఉపాధ్యాయులు
- పేరుకే 5 మంది ఉపాధ్యాయులు.. హాజరు మాత్రం ఒకరు..
- పాఠశాలలో 130 మంది విద్యార్థులు.. హాజరు మాత్రం పదుల సంఖ్యలోనే..
- పట్టించుకోని మండల విద్యాశాఖ అధికారులు..

**పెద్దకడబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడబూరు మండల పరిధిలోని బాపులదోడ్డి గ్రామంలోని స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు లేక పాఠశాల వెలవెలబోతుందని పలువు రు విమర్శిస్తున్నారు.స్థానికులు తెలిపిన సమాచారం మేరకు పాఠశాలలో 100 మందికి పైగానే విద్యార్థులు తమ విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తున్నారని, కానీ వారికి చదువు చెప్పే ఉపాధ్యాయులు మాత్రం 5 మంది ఉపాధ్యాయులు తమ విధులను నిర్వహిస్తున్నారని తెలిపారు.అయితే పాఠశాలకు వచ్చే ఆ5 మంది ఉపాధ్యాయులలో కేవలం ఒకరిద్దరు తప్పా మిగిలిన ఉపాధ్యాయులు సక్రమంగా తమ విధులకు హజరు కావడం లేదని అధికార పార్టీకి చెందిన మాజీ ఎంపీటీసీ మహదేవ్. ఎంపిటిసి సభ్యురాలు దేవమ్మ. గ్రామ వైకాపా నాయకులు బాపులదోడ్డి అయ్యప్ప వీరితో పాటు మరి కొంతమంది గ్రామస్తులు తెలిపారు. 5 మంది ఉపాధ్యాయులలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కర్నూలు జిల్లా కేంద్రం నుండి వస్తున్నారని తెలిపారు. ఓ ఉపాధ్యాయుడు 3 నెలల నుండి పాఠశాలకు రావడం లేదని ఇతడు కూడా జిల్లా కేంద్రంలోని ఉంటున్నాడని తెలిపారు. మరోక ఉపాధ్యాయురాలు మెటర్నరీ సెలవు పై వెళ్లిందని, మరో ఉపాధ్యాయురాలు ఎమ్మిగనూరు పట్టణం నుండి వస్తున్నారని, మరో ఉపాధ్యాయురాలు బాపుల దోడ్డి నుంచి డిప్యూటేషన్ పై గవిగట్టు గ్రామానికి వెళ్లిందని. అలాగే బాపుల దోడ్డిలో పనిచేస్తున్న రామరాజు అనే ఉపాధ్యాయుడు ప్రమోషన్ పై పీకల బెట్టా పాఠశాలకు వెళ్లినట్లు వారు చెప్పారు. దీంతో ఉపాధ్యాయులు తమ పాఠశాలకు సక్రమంగా హాజరు కాక పోవడం వల్ల బడిలో ఉండాల్సిన బడి పిల్లలు ఆరు బయట ఉంటున్నారని వారు తెలిపారు. దీని వల్ల విద్యార్థుల విద్యాభివృద్ధి పూర్తిగా కుంటు పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా పాఠశాలలో 5 తరగతులకు ఒకే ఒక టీచర్ పిల్లలకు బోధన చేయాలన్న ఇబ్బ ందికరంగా ఉంటుందని అందు వల్ల పిల్లలు కూడా చదువు పై శ్రద్ధ పెట్టకుండా పాఠశాల కు రావడం లేదని తెలిపారు. పాఠశాలలో100 మంది విద్యార్థులు ఉండాల్సిన చోట కేవలం పాఠశాలలో పదుల సంఖ్యలో మాత్రమే ఉంటున్నట్లు వారు తెలిపారు. పాఠశాల పరిస్థితి ఈ రకంగా ఉన్నా మండలంలో ఇద్దరు మండల విద్యాశాఖ అధికారులు ఉన్నప్పటికీ ఏనాడూ పాఠశాల వైపు కన్నెత్తి కూడా చూడటం లేదని వారన్నారు. విద్యాశాఖ అధికారులు పాఠశాల పై నిర్లక్ష్యంగా కారణ ంగానే ఉపాధ్యాయులు ఆడింది ఆట.. పాడింది పాటగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి బాపులదోడ్డి ప్రాథమిక పాఠశాలకు విధులకు డుమ్మా కోడుతున్న ఉపాధ్యాయులు పై చర్యలు తీసుకోవాలని పలువురు వైసీపీ గ్రామ నాయకులు విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.


పాఠశాలలో ఉపాధ్యాయులు లేని దృశ్యం


పాఠశాలలో విద్యార్థులు లేని దృశ్యం



మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల దృశ్యం

**ఎంఇఓ రామ్మూర్తి వివరణ :** బాపులదోడ్డి పాఠశాలకు తరచుగా విధులకు గైరుహాజరవుతున్న ఉపాధ్యాయుల పై గ్రామ వైసీపీ నాయకులు చేస్తున్న ఆరోపణలు పై మండల విద్యాశాఖ అధికారులను మేజర్ న్యూస్ విలేఖరి వివరణ కోరగా అందుకు వారు స్పందిస్తూ.. ప్రస్తుతం ముగ్గురు ఉపాధ్యాయులు సక్రమంగా పాఠశాలకు వస్తున్నారని ఆయన వివరణ ఇచ్చారు.